## అహ్మదియ్యా వార్తలు

సయ్యిద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اللّٰهُمَّ اَيِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِكْ لَنَا فِيْ عُمُرِهٖ وَاَمْرِهٖ

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ نَحْمَدُهٗ وَنُصَلِّيْ عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

وَلَقَدْ نَصَرَكُمُ اللّٰهُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّةٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యిద్ రసూల్ నియాజ్
**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్
తెలుగు వార పత్రిక
Weekly BADAR Qadian Telugu

www.akhbarbadrqadian.in

సంపుటి 4
సంచిక 27
వార్షిక చందా 500/-రూ॥

**04 జులై 2019, 30 షవ్వాల్ 1440, హి.ఖ, 04 వఫా 1398, హి.శ.**


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوا اتَّقُوا اللّٰهَ حَقَّ تُقٰتِهٖ وَلَا تَمُوْتُنَّ اِلَّا وَاَنْتُمْ مُّسْلِمُوْنَ○

ఓ విశ్వాసులారా! మీరు సర్వ విధముల అల్లాహ్ నిరేదశించిన కర్తవ్యమును పాటింపుడు. మీరు శరణాగతులై యుండునప్పుడు తప్ప మృత్యువు మిమ్ములను గ్రహించక వుందుగాక!.
(ఆలే ఇమ్రాన్: 103)

దేవుడు ఈ భవదీయుడికి చేయించిన నామకరణంలో కూడ ఒక విచిత్రమైన సంకేతము గలదు. గులాం అహ్మద్ ఖాదియాని అనే పేరును సంఖ్యా శాస్త్రము ప్రకారముగా లెక్కించినచో ఆ పదాల మొత్తం పదమూడు వందలు (1300) వచ్చును. అనగా ఈ పేరు గల ఇమాం 14వ శతాబ్దపు ఆరంభకాలంలో అవతరించునని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ సంజ్ఞా రూపంలో తెల్పినారు.

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

(గత సంచిక తరువాయి భాగం) సుమారుగా 5వ సంవత్సరాల వరకు ఈ యుద్ధం కొనసాగింది. ఇరుపక్షాల వారు ప్రకటనలు చేశారు, దీని ప్రాముఖ్యతకు సాటి ఎక్కడ లభించనంతగా చాలా ప్రాముఖ్యతను సంతరించుకున్నది. ఆ తరువాత ప్రకటించినట్లే జరిగింది. ఇంతటి ఘటనకు ఎవరైన సాటిని తీసుకరాగలరా?. సర్వ ధర్మ సమ్మేళన సమావేశంను గూర్చి కూడ చాలా రోజుల ముందే మా వ్యాసమే విజయము పొందునని అల్లాహ్ తాలా మాకు తెల్పినాడని ప్రకటించడం జరిగింది. ఇలాంటి సమావేశాలలో తామే విజయము సాధిస్తామని ముందుగానే ప్రకటించడము సాధారణ విషయము, అంచనా ప్రాయ విషయము కాదని ఈ వైభవోపేతమైన, ప్రభావవంతమైన సమావేశంలో పాల్గొన్నవారు స్వయముగా గ్రహించగలరు. చివరికి మేము తెలిపినట్లుగానే జరిగింది. వ ఆఖిరుదఅవాన అనిల్ హందులిల్లాహి రబ్బిల్ ఆలమీన్.

ప్రతి వ్యక్తి పరలోక ప్రయాణం కొరకు సిద్ధముగా ఉండవలెను:-

హుజూర్ (అ) ఇట్లు తెల్పిరి: ఇప్పుడు నేను ఉపదేశించుటకు గల కారణమేమనగా, మానవ జీవితానికి ఎలాంటి భరోసా లేదు. ఇప్పుడు నా వద్ద సమావేశమైన సభ్యులు బహుశా వచ్చే సంవత్సరము వరకు జీవించి ఉండకపోవచ్చునని నేను భావిస్తున్నాను. వచ్చే సంవత్సరము వరకు కొందరు అనుచరులు ఈ ప్రపంచములో ఉండరని నేను కొన్ని రోజుల క్రితమే ఒక సత్య స్వప్నమును చూశాను. ఆ సత్య స్వప్నములో ఎవరెవరి చూపించడం జరిగిందో నేను ఖచ్చితముగా తెలుపలేను. ఇందుకు కారణం, ప్రతి వ్యక్తి స్వయముగా పరలోక ప్రయాణం కొరకు సిద్ధముగా ఉండాలనే ఉద్దేశంతోనే ఇలా చూపడం జరిగింది. నేను ఇప్పుడే మీ ముందు తెల్పినట్లుగా నాకు ఎవరి పేర్లను తెలియపర్చలేదు. కాని నేను అల్లాహ్ తాలా అనుగ్రహించిన వివేకంతో తెల్పునదేమనగా ఇది నిశ్చయముగా దైవ నిర్ణయం. ఒకరోజు తప్పకుండా మనం ఈ అంతరించిపోవు ప్రపంచమును వీడి పరలోకమునకు వెళ్ళవలసి యుండును. కావున నా వద్ద ఉన్నటువంటి వ్యక్తులు, మిత్రులు నా ఈ మాటలను కథలుగా, గాథలుగా భావించకుడు. ఇది అల్లాహ్ తాలా నుండి, అతని అవతార పురుషుని నుండి చేయబడు ఉపదేశముగా భావించవలెను. అతడు చాలా ప్రయోజనకరంగా, శ్రేష్టమైన లాభము కొరకు, మనస్ఫూర్తిగా మీకు తెలియపర్చును.

దేవుని ఉనికిపై విశ్వాసం:-

నేను మరల నా మిత్రులకు తెలియజేయున దేమనగా, ఈ విషయాన్ని చాలా బాగా గుర్తుంచుకొనుము. మనస్ఫూర్తిగా ఆలకించి, మనస్సులో పదిల పర్చుకొమ్మని నేను మరల హెచ్చరిస్తున్నాను. అల్లాహ్ తాలా తన పవిత్ర గ్రంథమైన ఖుర్ఆన్‌లో తన ఉనికిని, తన ఏకేశ్వరత్వంను గూర్చి ఎంతో వైభముగా చాలా సులువైన ఆధారాలతో నిరూపించాడు. అతడొక గొప్ప స్వభావికుడు, తేజోమయుడు. అట్టి వైభవోపేతుడైన స్వభావికుడి శక్తియుక్తులను, మహిమలను చూసి కూడ అతని ఉనికిలో అనుమానములను, సంకోచములను వ్యక్తపర్చువారు చాలా దురదృష్టవంతులని నిశ్చయముగా తెలుసుకొనుడు. అల్లాహ్ తాలా తన వైభవోపేతమై ఉనికిని గూర్చి, సర్వశక్తిమంతుడైన స్వభావికుడని ఆధారాలను చూపుతూ ఇలా తెలిపెను. అఫిల్లాహి షక్కున్ ఫాతిరి స్సమావాతి వల్ అర్జి (ఇబ్రాహీం:11) భూమ్యాకాశములను సృష్టించినట్టి అల్లాహ్ ఉనికిలో కూడ అనుమానం ఉందునా?. ఒక నిర్మాణమును చూసి నిర్మించిన వారిని విశ్వసించడం ఇది ఎంతటి చక్కటి, స్పష్టమైన ఆధారమో చూడండి. ఒక చూడచక్కని బూట్లను గాని, ఒక అందమైన ఇనుపపెట్టెను గాని చూసి వాటిని తయారు చేసిన వారి కష్టాన్ని గుర్తించవచ్చును. అలాంటప్పుడు అల్లాహ్ తాలా ఉనికిని ఎందుకు వ్యతిరేకిస్తున్నారో చాలా ఆశ్చర్యమును కల్గిస్తుంది. కొన్ని వేల అద్భుతాలతో భూమ్యాకాశములను నింపినటువంటి అల్లాహ్‌ను ఏ కారణం చేత తిరస్కరిస్తున్నారు. మానవుని హస్త ప్రమేయం లేని, మానవుని విజ్ఞత, మేథస్సు ప్రమేయం లేని ఈ సృష్టి అద్భుతాలను, క్రమపద్ధతులను చూసి కూడ ఒకవేళ ఏ మూర్ఖుడైన అల్లాహ్ తాలా ఉనికిని శంకించుచున్నచో, అతడు దురదృష్టవంతుడు, షైతాన్ ఆధినంలో ఉన్నవాడు అని నిశ్చయముగా తెలుసుకొనుడు. అస్తఫ్‌ఫార్‌లు చేయవలెను.

## 125వ వార్షిక బహిరంగ సభ, ఖాదియాన్

సయ్యిద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 125వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు 27, 28, 29, డిసెంబర్ 2019 ( శుక్ర, శని, ఆది వారాలు) తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్థనలు చేయగలరు. జజాకుముల్లాహ్. ( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

అల్ హందిలిల్లాహ్. అల్లాహ్ తాలా నేడు మనకు ఇస్లామాబాద్‌లోని ఈ మస్‌జిద్‌లో జుమా నమాజ్ చదువుటకు అనుగ్రహమును కల్పించుచున్నాడు. నేను గత కొన్ని జుమాల క్రితమే కేంద్రీయ కార్యాలయము ఇస్లామాబాద్‌కు మార్చబడుతుందని తెల్పినాను.

مُبَارَکٌ وَمُبَارِکٌ وَکُلُّ اَمْرٍ مُبَارَکٍ یُّجْعَلُ فِیْہِ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పదాలలోనే ఈ దైవవాణి అర్థము ఈ విధముగా గలదు. అనగా " ఈ మస్‌జిద్ శుభము ప్రసాదించునది, శుభము గలది, ఇందులో ప్రతి శుభ ప్రదమైన పని చేయబడును. "

ఈ క్రొత్త నగరములో నివసించుటకు అల్లాహ్ తఆలా అనుగ్రహించిన వారందరు, ఈ క్రొత్త జనావాసమునకు సమీపములో నివాసము ఏర్పాటు చేసుకుంటున్న వారందరు అహ్మదియ్యత్, నిజమైన ఇస్లాం స్వచ్ఛమైన చిత్రమును ప్రజలు తిలకించే విధంగా తమ పరిస్థితులను మార్చుకోవలెను.

కావున స్వచ్ఛతరహితముగా, దైవ ప్రీతి రహితముగా ఉండు నట్టి దార్శనిక ఆచరణలు ఆచరించినచో అవి ఎలాంటి ప్రయోజనమును కల్గించవు. నమాజ్‌లు కూడ వృధా అవును. దేవునికి అంకితభావంతో సల్పునట్టి ప్రార్థనలే మన పవిత్రతకు కారణమగును. లేనిచో ఆ ప్రార్థనలు ఎలాంటి లాభమును చేకూర్చవు.

కావున ఇలాంటి సమయంలో మన బాధ్యత మరింత పెరుగును. అందుకే తమ ప్రార్థనలను ప్రత్యేకతతో సలుపవలెను, ప్రపంచానికి ఇస్లాం స్వచ్ఛమైన బోధనలను పరిచయం చేయవలెను. ఇస్లాం బోధనలను ప్రపంచానికి పరిచయం చేయడం కొరకు అల్లాహ్ తాలాయే మన ప్రయత్నం కన్న ఎన్నో రెట్లు ఎక్కువ మార్గాలను సుమగం చేస్తున్నాడు.

ఈ శుభములు గల, దుఆలు ఆమోదించబడు నెలను సద్వినియోగం చేసుకొంటూ అహ్మదియ్యా జమాఅత్ అభివృద్ధి, ప్రపంచములోని ఈ భూభాగంలో కేంద్ర నిర్మాణ లక్ష్యము పూర్తి అగుటకు దుఆ చేయగలరు, చాలా దుఆ చేయగలరు...... వ్యతిరేకుల ఎత్తుగడలన్ని అంతరించిపోవడమును కూడ మనం చూచుదుము గాకా!. రబ్వా వెళ్ళుటకు కూడ మార్గములు సుగమం అగుగాక! మసీహ్ సింహాసనమైన ఖాదియాన్ తిరుగు మార్గములు కూడ సానుకూలమగుగాక! మన ప్రియతమ నాయకులు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నగరములైన మరియు ఇస్లాం శాశ్వత కేంద్రములైన మక్కా, మదీనాకు చేరుకొను మార్గములు కూడ తెరుచు కొనుగాక!

అల్లాహ్ తఆలా అందరికి సత్ఫలితము ప్రసాదించి, వారి ధనము, కుటుంబములలో శుభములు కలిగించుగాక! ☆☆☆

**సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 17 మే 2019 ( 17 హిజ్రత్ 1398 హి.షు) తేదీన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్ లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

ఇస్లామాబాద్ (లండన్)లో క్రొత్తగా నిర్మించిన 'మస్‌జిద్ ముబారక్' ప్రారంభోవత్సవము సందర్భమున సయ్యద్నా హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ జుమా ప్రసంగంనకు ముందు శిలాఫలకముపై గల పరదాను ప్రక్కకు తొలగించి మస్జిద్‌ను ప్రారంభించిరి. ఆ తరువాత మస్జిద్‌లోకి ప్రవేశించి ఇలా తెల్పిరి.

అస్సలాము అలైకుం వరహ్మతుల్లాహి వబర్‌కాతహు. ఇప్పుడు నేను మస్జిద్ ప్రారంభోత్సవంను తెల్పునట్టి శిలాఫలకముపై గల పరదాను ప్రక్కకు తొలగించాను. ఈ విధముగా మస్జిద్ ప్రారంభోత్సవం జరిగింది. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని (రజి) రబ్వాలో మస్జిద్ ముబారక్ ప్రారంభోత్సవ సమయంలో "ప్రారంభోత్సవానికి ముందు రెండు రకాతులు నఫిల్ నమాజ్ చదువుటకు తగిన ఏర్పాటు చేసినచో బాగుండేది." కాని ఆ సమయంలో ఆ ఏర్పాట్లు చేయలేకపోయారు. అందుకు మరల వారు(రజి) ఇట్లనిరి. "కాని ఇప్పుడు మనం కృతజ్ఞతా భరిత సాష్టంగము చేయుదుము." (ఖుత్బాతే మహమూద్ సంపుటి 32, పుట 48-49, ప్రసంగం మార్చి 23, 1951)

సాధారణముగా నేను ప్రారంభోత్సవ సమయంలో శిలాఫలకముపై గల పరదాను ప్రక్కకు తొలగించి దుఆ చేయిస్తాను. కాని నేను కూడ ఈ రోజు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని (రజి) విధానమును అనుసరిస్తూ దుఆ చేయుటకు బదులుగా కృతజ్ఞతా భరిత సాష్టంగమును చేయించెదను. మీరు కూడ నాతో పాల్గొనండి. అల్లాహ్ తాలా మనకు ఒక చిన్న కేంద్రమును అందించినాడు. ఈ నూతన మస్జిద్‌ను నిర్మింపజేసినాడు. ఈ కార్యక్రమము తరువాత నుండి జుమా ప్రసంగం కొనసాగును. కృతజ్ఞతా భరిత సాష్టంగము చేయుము. (అలా హుజూర్ అన్వర్ ఆధ్వర్యంలో అందరు కలసి కృతజ్ఞతా భరిత సాష్టాంగము చేసినారు.)

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ اِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

قُلْ أَمَرَ رَبِّيْ بِالْقِسْطِ وَأَقِيْمُوْا وُجُوْهَكُمْ عِنْدَ كُلِّ مَسْجِدٍ وَّادْعُوْهُ مُخْلِصِيْنَ لَهُ الدِّيْنَ كَمَا بَدَاَكُمْ تَعُوْدُوْنَ ۔ فَرِيْقًا هَدٰى وَفَرِيْقًا حَقَّ عَلَيْهِمُ الضَّلٰلَةُ إِنَّهُمُ اتَّخَذُوا الشَّيٰطِيْنَ أَوْلِيَآءَ مِنْ دُوْنِ اللّٰهِ وَيَحْسَبُوْنَ اَنَّهُمْ مُّهْتَدُوْنَ ۔ يٰبَنِيْٓ اٰدَمَ خُذُوْا زِيْنَتَكُمْ عِنْدَ كُلِّ مَسْجِدٍ وَّكُلُوْا وَاشْرَبُوْا وَلَا تُسْرِفُوْا اِنَّهٗ لَا يُحِبُّ الْمُسْرِفِيْنَ ۔ (الاعراف:30 تا 32)

అనగా నీవనుము. న్యాయమును పాటించుమని, మీరు ప్రతి మస్‌జిద్‌లో తన శ్రద్ధ (అల్లాహ్ వైపు) వహించుమని, ధర్మమును అతని కొరకే ప్రత్యేకించుచు అతనినే పిలువుమని, నా ప్రభువు ఆదేశించెను. మిమ్ములను మొదటి సారి పుట్టించినట్లు, మీరు మరణించిన తరువాత తిరిగి చేరుకొందురు. ఒక పక్షమునకు అతడు మార్గదర్శనము ప్రసాదించెను. మరొక పక్షమునకు దుర్మార్గము తప్పనిసరి అయ్యెను. నిశ్చయముగా అల్లాహ్‌ను విడిచి షైతానులను మిత్రులుగా చేసికొనిన వారు వీరు. వారు మార్గదర్శనము పొందినవారని అనుమానింతురు. ఓ ఆదమ్ సంతతి ప్రజలారా! ప్రతి మస్‌జిద్‌లో తన అలంకరణ (ధర్మమును పాటించు దుస్తులు) వెంటనిడుకొనుము. తినుము, త్రాగుము, కాని హద్దులు మీరకుము. నిశ్చయముగా అతడు హద్దులు మీరు వారిని ఇష్టపడడు. (అల్‌ఆరాఫ్:30-32)

అల్ హందిలిల్లాహ్. అల్లాహ్ తాలా నేడు మనకు ఇస్లామాబాద్‌లోని ఈ మస్‌జిద్‌లో జుమా నమాజ్ చదువుటకు అనుగ్రహమును కల్పించుచున్నాడు. నేను గత కొన్ని జుమాల క్రితమే కేంద్రీయ కార్యాలయము ఇస్లామాబాద్‌కు మార్చబడుతుందని తెల్పినాను. మస్జిద్ ఫజల్ చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి కార్యాలయములు రోజు రోజుకు ఇబ్బందికరముగా మారుచుండెను. కార్యాలయముల కొరకు విశాల గదులు, ఖాళి ప్రదేశములు తప్పకుండ ఉండవలెను. కావున నేడు ఆ సౌకర్యాలు దైవానుగ్రహం వలన ఇస్లామాబాద్‌లో చేపట్టిన కార్యాలయాల సముదాయాల వలన పూర్తి గాబోవుచున్నాయి. అదే విధముగా అక్కడ జమాఅత్‌కు సేవలందించు కొందరు ముఖ్యసేవకులకు, మరియు కార్యాలయాలలో పనిచేయు ఉద్యోగులకు కూడ ఇస్లామాబాద్‌లో నివాసములను ఏర్పాటు చేయడమైనది. ఈ క్రమములోనే అక్కడ వర్తమాన ఖలీఫా కొరకు కూడ నివాసమును ఏర్పాటు చేయడమైనది. ఖలీఫా నివాసం ప్రక్కనే మస్జిద్ ఉండడం కూడ చాలా ముఖ్యం. ఎందుకనగా ప్రజలు

ఖలీఫా ఆధ్వర్యములో సౌకర్యవంతముగా నమాజ్‌లు సల్పుదురు. శిక్షణ, అభ్యాసములతో కూడిన విధి నిర్వాహణను కూడ ఖలీఫా సౌకర్యవంతముగా నిర్వహించును. నేడు మనము ఈ మస్‌జిద్‌ను సాంప్రదాయ బద్ధముగా ప్రారంభించుచున్నాము. కాని ఆచరణ రూపంలో మాత్రము నేను ఇక్కడికి వచ్చినప్పటి నుండే నమాజులు, ఇతర కార్యక్రమాల పరంపరతో ప్రారంభోత్సవం మొదలైనది. ఇతర ప్రాంతాల నుండి ఖుద్దాములు, అత్ఫాలులు, లజ్నాల బృందాలు వస్తూనే ఉన్నాయి. ఈ కార్యక్రమములో పాల్గొనుటకు పెద్ద ఎత్తున ప్రజలు ఇక్కడి చేరుకుంటున్నారు. అందువలన వారితో కూడ ఈ మస్జిద్‌లోనే సమావేశాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. వీటి కొరకు ప్రక్కన ఉన్నటువంటి చిన్న చిన్న హాలులు ఉండడం వలన సమావేశాల అనంతరం వారు నమాజ్‌లు సల్పుటకు సులువుగా మస్జిద్‌కు చేరుకుంటున్నారు. వారు ఇక్కడికి వస్తున్నారు. ఈ మస్జిద్ ఫజల్ మస్జిద్ కన్న నాలుగు రెట్లు ఎక్కువ సామర్థ్యమును కలిగియున్నది. కాని ఇక్కడికి వచ్చు బృందాలను చూసినచో ఈ మసిజద్ కూడ చిన్నగా మారినట్లు అనిపిస్తుంది. బహుముఖ కార్యక్రమాలను నిర్వహించుటకై ఈ మస్జిద్‌ను అంటి పెట్టుకొని ఖిబ్లా వైపుగా హాలులను కూడ నిర్మించడం జరిగింది. వాటిలో నమాజ్ సల్పుటకు కూడ అవకాశం గలదు. ఆ హాలులలో మస్జిద్‌లో కన్న ఎక్కువ ప్రజలు నమాజ్‌లు సల్పవచ్చును. మొత్తానికి ఈ విషయాలు తెల్పుటకు గల ముఖ్య కారణమేమనగా, అల్లాహ్ తఆలా కృపానుసారము యు.కే జమాఅత్‌కు మరియు ప్రపంచములో ఉన్నటు వంటి ఇతర జమాఅత్‌లకు కూడ మస్జిద్‌లు నిర్మించాలనే శ్రద్ధ కల్గినది. ఈ క్రమములోనే అల్లాహ్ తాలా అనుగ్రహము వలన గత పది పదిహేను సంవత్సరాల నుండి మస్‌జిదుల నిర్మాణము వైపు జమాఅత్‌నకు ప్రత్యేక ఆసక్తి కలిగినది. అందుకే మస్జిద్‌లను నిర్మిస్తున్నారు. కాని నేను "మస్‌జిద్ ముబారక్ " అని పేరు పెట్టిన ఈ మస్జిద్‌కు గల ప్రత్యేకత ఏమిటనగా, ఇక్కడ వర్తమాన ఖలీఫా నివాసమున్నది. సుమారుగా 29 నుండి 30 మంది సేవకుల నివాసములు కూడ ఇక్కడ గలవు. వారికి కూడ అత్యాధునిక పద్దతిలో సౌకర్యవంతముగా గృహాలను నిర్మించి ఇవ్వడం జరిగింది. అదే విధముగా నా కార్యాలయముతో ప్రతి రోజు అధికముగా ముడిపడి ఉండునట్టి కార్యాలయములు కూడ ఇక్కడే ఉన్నవి. అనగా ఈ ప్రాంతము ఈ మస్జిద్ కేంద్రీయ ప్రాధాన్యతను సంతరించుకున్నవి. కావున మస్‌జిద్ ముబారక్ తరహాలో ఈ మస్‌జిద్ కూడ అల్లాహ్ తఆలా శుభములను ఆకర్షించును గాక! అన్ని విధాలా శుభదాయకమగు గాక!

ఈ మస్జిద్‌కు నామకరణం చేయు విషయంలో అనేక పేర్లు గుర్తుకు వచ్చినవి. ప్రస్తావించబడిన కొన్ని పేర్లలో నుండి ఒక పేరును నిర్ధారించాలని సూచించడం కూడ జరిగింది. కాని అకస్మాత్తుగా నాకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ క్రింది దైవవాణి గుర్తుకొచ్చినది. అందుకే ఈ మస్జిద్ ముబారక్ అని నామకరణం చేయడమైనది. ఆ దైవవాణి ఇట్లు గలదు. مُبَارِكٌ وَّمُبَارَكٌ وَّكُلُّ اَمْرٍ مُّبَارَكٍ يُّجْعَلُ فِيْهِ

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పదాలలోనే ఈ దైవవాణి అర్థము ఈ విధముగా గలదు. అనగా " ఈ మస్‌జిద్ శుభము ప్రసాదించునది, శుభము గలది, ఇందులో ప్రతి శుభ ప్రదమైన పని చేయబడును. " (తజ్‌కిరా: పుట 83, ఎడిషన్ 4)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఖాదియాన్‌లో ఉన్నటు వంటి మస్జిద్ ముబారక్ కొరకు చేసిన దుఆలు అన్నియు మరియు ప్రపంచములో ఇస్లాం వ్యాపించాలని, విజయము సాధించాలని వారి హృదయములో యున్న కోరికలు, ఆకాంక్షలు కూడ అల్లాహ్ తాలా ఈ మస్‌జిద్‌నకు అందుచును గాక! అదే విధముగా ఇంగ్లాండ్ మరియు యూరప్‌లతో పాటు ప్రపంచములోని దేశాలన్నింటికి ఏకేశ్వరవాదంను వ్యాపింపజేయు, మరియు ఇస్లాం సందేశంను అందించునట్టి ఈ మస్జిద్, ఈ కేంద్రము ఎల్లప్పుడు కొనసాగు గాకా!. కేంద్రము ఇక్కడికి మారుట అన్ని విధాలా శుభదాయకము అగుగాక! అహ్మదియ్య ఖిలాఫత్ ద్వారా వెలువడే ప్రణాళికలన్ని అల్లాహ్ తఆలా శుభములు, అనుగ్రహములను అకర్షించుగాక! హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మస్‌జిద్ గురించి అల్లాహ్ తఆలా దృష్టిలో గల శుభములన్ని ఈ మస్‌జిద్‌నకు కూడ అందుగాక! రబ్వాలో జనావాసాలు ప్రారంభమైన సమయంలో మస్జిద్ ముబారక్ నిర్మాణంను ప్రారంభిస్తూ "ఈ మస్జిద్ ఖాదియాలో గల మస్జిద్ ముబారక్‌కు ప్రతీక, పోలికను కల్గి యుండునది, ప్రతిరూపం " అని హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు అనుహు పేర్కొనట్లా నాకు నిన్నటి వరకు ఈ విషయం తెలియదు. నిన్ననే నాకు తెలిసినది. ( ఖుత్బాతే మహ్‌మూద్, సంపుటి 30, పుట 316, ప్రసంగం సెప్టెంబర్ 30, 1949)

అనగా రబ్వాలో ఉన్నటువంటి మస్జిద్ ముబారక్ ఖాదియాన్‌లో ఉన్నటు వంటి మస్జిద్ ముబారక్‌కు ప్రతీకగా నిలుచును. మొత్తానికి అక్కడ కూడ చాలా సంవత్సరాల వరకు ఖిలాఫత్ పరంపర కొనసాగింది.ఁ ముఖ్య కేంద్రీయ కార్యాలయములు కూడ రబ్వాలోనే ఉన్నవి. కాని గత 35 సంవత్సరాలుగా ఖిలాఫత్ అక్కడి నుండి ప్రస్థానం చేసి ఇక్కడికి వచ్చినందున ఇక్కడ కూడ నూతన కార్యాలయములు, నూతన సామాగ్రి, నూతన నిర్మాణాలు, మస్జిద్‌ల ఆవశ్యకత పెరిగిపోయింది. పాకిస్తాన్‌లో చేసిన చట్టం కారణంగా అహ్మదియ్య ఖిలాఫత్‌కు రబ్వా నుండి ప్రస్థానం చేయవలసి వచ్చింది. ఇక్కడి అవసరాలను తీర్చుటకు, అల్లాహ్ తాలా ఇక్కడ గతంలో కన్న ఎక్కువ అభివృద్ధికి దారులను తెరిచెను. అల్లాహ్ తఆలా మనకు ప్రసాదించిన ఈ విశాలతను అల్లాహ్ తఆలా ప్రతి రోజు పెంచుచుపోవుగాక! ఏ ఏ శుభములు, కరుణలను మన నుండి శత్రువులు లాక్కున్నామని భావించుచున్నారో వాటిని అల్లాహ్ తఆలా మనకు గతము కంటే ఎన్నో రెట్లు ఎక్కువగా ఈ మస్‌జిద్, ఈ కేంద్రము నుండి ప్రగతి రూపంలో ప్రసాదించుగాక!

తమ దృష్టిలో జమాఅత్ భవిష్యత్తుకు అధికారులైనట్లుగా భావించుకునే వారి విజ్ఞత ఎంతో దిగజారింది, ఎంతో మూర్ఖత్వంలో ఉన్నారు. పీపుల్స్ పార్టీకి చెందిన ఒక రాజకీయ నాయకుడు చేసిన విశ్లేషణను, కామెంట్‌ను నాకు ఒకరు చూపించారు. అందులో ఆ నాయకుడు " మేము జమాఅత్ అహ్మదియ్యపై నిబంధనలు విధించాము, పాకిస్తాన్‌లో వారిని అభివృద్ధి చెంద కుండా అడ్డుకున్నాము, కాని తరువాత కాలంలో వచ్చిన ఒక క్రొత్తపార్టీ వారు అహ్మదీయులను, ఖాదియానీయులను ఇస్లామాబాద్ కేంద్రముగా అభివృద్ధి చెందుటకు అనిమతినిస్తూ తగినఅవకాశములను కల్పించినది" అని వాదనలను వినిపించు చుండెను. ఇది వారి దిగజారిన విజ్ఞత. కొన్ని రోజుల క్రితం కూడ వారి పార్టీకి చెందిన మరొక నాయకుడు మన గురించి ఈ విధముగానే మూర్ఖత్వ పూర్వకముగా సంభాషణలు చేసి, ఆ తరువాత నేను సరిగా అర్థం చేసుకోలేదు, అందుకే పొరపాటు జరిగిందని అంగీకరించెను. మొత్తానికి ప్రంపచీకుల ఆలోచనలు ఈ విధముగా ఉంటాయి. దేవుని అనుగ్రహము వలనే జమాఅత్ అభివృద్ధి చెందుతున్నదని, ఏ ప్రభుత్వము కూడ ఆ అభివృద్ధిని అడ్డుకోలేదని, జమాఅత్ అభివృద్ధి కొరకు ఏ ప్రభుత్వం నుండి సహాయం కోరదనే విషయాన్ని వారికి ఎవరు అర్థమయ్యేటట్లు చెప్పెదరు. మనము అల్లాహ్ తఆలా ఆదేశములను పాటించినంత వరకు, అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటకు ప్రయత్నించినంత వరకు అల్లాహ్ తఆలా శుభములను పొందెదము, ఆయా ప్రగతిలో భాగస్వాములగుదుము. కనుక మనము ఆత్మ పరిశీలన చేసుకోవలెను.

ఈ క్రొత్త నగరములో నివసించుటకు అల్లాహ్ తఆలా అనుగ్రహించిన వారందరు, ఈ క్రొత్త జనావాసమునకు సమీపములో నివాసము ఏర్పాటు చేసుకుంటున్న వారందరు అహ్మదియ్యత్, నిజమైన ఇస్లాం స్వచ్ఛమైన చిత్రమును ప్రజలు తిలకించే విధంగా తమ పరిస్థితులను మార్చుకోవలెను. నిశ్చయముగా ఇక్కడి ఇస్లామాబాద్‌లో చాలా కాలం నుండి కొందరు జీవిత సమర్పితులు మరియు సేవకులు నివాసం ఉంటున్నందున ఇక్కడి చుట్టు ప్రక్కల వారికి జమాఅత్‌ను గూర్చి పరిచయం గలదు. జల్సా వలన కూడ ఇక్కడి వారికి అహ్మదీయత్‌ను గూర్చి కొంత అవగాహన ఏర్పడింది. చాలా కాలం వరకు అనగా 2004 వరకు ఇక్కడ జల్సాలు నిర్వహించడం జరిగింది. ప్రస్తుతం జల్సాలను ఆల్టన్‌లో నిర్వహించడం జరుగుతుంది. ఆ ప్రాంతం కూడ ఇక్కడికి సమీపంలోనే గలదు. కాని ఇప్పుడు ఇక్కడి జనావాసానికి ఒక నూతన దిశ కలిగినది. అహ్మదీయులు అకస్మాత్తుగా ఇక్కడ పెద్ద ఎత్తున గృహాలను కొనుగోలు చేసి ఇక్కడ నివాసం ఏర్పాటు చేసుకుంటున్నందున ఇక్కడి స్థానికులు మరో కోణంలో మనలను

చూచెదరు. ఇక్కడి వారికి కూడ తెలిసిపోయింది. కొందరు నాతో కూడ ఈ విషయమును ప్రస్తావించారు. ఇక్కడి వారు కొందరు మన అహ్మదీయులతో మీ ఖలీఫా లేదా మీ జమాఅత్ నాయకుడు ఇక్కడికి మకాం మార్చినందున మీ దృష్టి కూడ ఇక్కడికి మరలిందా? అని ప్రశ్నిస్తున్నారు. కావున ఈ విధంగా తమను తాము గతము కంటే ఎక్కువ ఆదర్శవంతులుగా చూపవలెను. వారిపై తమ మంచి ప్రభావము వేయవలసి వుండును. అంతేగాని ఒకవేళ మన వారి అరుపులు, ట్రాఫిక్ నిబంధనలను సరిగా పాటించకపోవడం వలన లేదా మరే కారణం చేతనైన మన పొరుగు ఇబ్బందులకు గురి అయినచో ఇక్కడ ఉండేవారికి మనం ఒక తప్పుడు సందేశంను ఇస్తున్నవారమగుదుము. ఒకవేళ మనం మన నడవడిక ద్వారా ఇస్లాం స్వచ్ఛమైన సందేశమును సరిగా వ్యాపింపజేయకున్నచో దేవుని అనుగ్రహములపై మనం కృతజ్ఞత చూపుతామని తెలుపడం కేవలం మాటలకే పరిమితమగును. దేవునికి కృతజ్ఞత చూపడమనగా మన మాటలు, మన పనులు, మన నడవడిక, మన బోధనలు పరస్పరం అనుకూలముగా ఉండవలెను. అంతేగాని మనం మాటలతో ఒకటి అని మరొకటి చేసి చూపు వారము కాకుడదు.

అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో కూడ మనకు మస్జిద్‌లను గూర్చి ఉపదేశించెను. నేను పఠించిన సూక్తులలో కూడ అల్లాహ్ తాలా ఎన్నో ముఖ్యమైన విషయాలను గూర్చి తెలియజేసినాడు. ఆ విషయాల వైపు మనం ప్రత్యేక శ్రద్దను చూపినచో మనం అల్లాహ్ తాలా ఆరాధనల హక్కులను చెల్లించడంతో పాటు అతని ప్రాణుల హక్కులను కూడ నెరవేర్చిన వారమగుదుము. ఈ సూక్తులలో అల్లాహ్ తఆలా విశ్వాసులకు, ముసల్మానులకు ఎంతో స్పష్టంగా ఇలా తెలిపెను. ఒకవేళ మీరు అల్లాహ్ తఆలా ప్రీతిని పొందదలచినచో తమను తాము అల్లాహ్ తఆలా కొరకు ప్రత్యేకించుకొనుము. మీరిలా చేయనిచో మీరు అభివృద్ధి చెందక దుర్మార్గ గుండములో పడిపోవుదురు. మస్‌జిదుల ఉద్ధేశమును పూర్తి చేసినప్పుడే మీరు అల్లాహ్ తఆలా బహుమానములను పొందగలరు. తమ ప్రార్థనలకు కేవలం అల్లాహ్ తాలా కొరకే సల్పవలెను. అప్పుడే దేవుని అనుగ్రహాలకు అర్హులమగుదుము. ప్రాపంచిక ఆలోచనలు, ప్రాపంచిక ప్రాధాన్యతల నుండి మన మేథస్సును పవిత్రముగా ఉంచుకోవలెను. అప్పుడే అల్లాహ్ తాలా అనుగ్రహములు మీపై కురియును. ప్రతి రోజు ఐదు పర్యాయములు ఈ అంశంపై ప్రయత్నించినప్పుడే మనం అల్లాహ్ తాలా ధర్మము కొరకు మనలను ప్రత్యేకించుకున్న వారము, అర్పించుకున్నవారము అనబడుదుము.

కావున అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. మీరు మీ ఆత్మలను శుభ్రము చేసుకొను ఏర్పాట్లను కూడ చేసకొనుము. ఈ శుభ్రత కేవలం అల్లాహ్ తాలా ధర్మము కొరకు తమను తాము అంకితం చేసుకున్నప్పుడే సాధ్యమవుతుంది. మార్గదర్శకం పొందుటకు ప్రయత్నించని వారు, దేవుని ధర్మము కొరకు తమను అంకితం చేసుకొనని వారు తప్పకుండా మార్గభ్రష్టత్వపు గుండంలో పడిపోవుదురు. వీరు దేవుని ఆశ్రయం పొందుటకు బదులుగా షైతాను తమ మిత్రునిగా ఎంచుకున్న వారనబడుదురు. పైగా వారు తాము చేయు ప్రతి పని దేవుని ప్రీతికి అనుగుణముగానే యున్నదని భావించెదరు. అల్లాహ్ తాలా పంపిన వారిని వ్యతిరేకించినవారి పరిస్థితి కూడ ఈ విధముగానే యుండును. దుష్ట ఉలమాలు, మన వ్యతిరేకులు ఈ స్థితిలోనే ఉన్నట్లుగా మనం చూస్తునే ఉన్నాము. తమతో పాటు సాధారణ ప్రజానికాన్ని కూడ ఈ ఉలమాలు మార్గభ్రష్టులను చేస్తున్నారు. ఇస్లాం విధానాలపై తమను మించి మరేవరు కూడ నడుచుకోవడం లేదని వారు భావించుకుంటున్నారు. తమ లక్ష్యమును సాధించుటకై వారు ఎంచుకోని విధానముగాని, చేయని ప్రయత్నం, వేయని ఎత్తుగడంటూ లేదు. ప్రభుత్వాలు కూడ ఇలాంటి వారికి భయపడుతుంటాయి. నేడు పాకిస్తాన్‌లోని కరాచిలో వ్యతిరేకత త్రీవముగా యున్నది. వారు, వారి ప్రభుత్వాలు మనం మన మస్జిద్‌ల మినారులను కూలగొట్టుకోవాలని పట్టుబట్టుచున్నాయి. మస్జిద్‌లపై గల మినారులు చాలా పురాతనమైనవి అని, ఈ మస్జిద్‌లు 50, 60 సంవత్సరాల క్రితం నిర్మితమైనవని లక్షల సార్లు విన్నవించుకున్న వారికి అర్థం కావడం లేదు. వారికి మౌల్వీల భయం చాలా అధికముగా ఉన్నది. జమాఅత్ సభ్యులపై వీరు దాడులు, హింసలు చేయుచు చెలరేగిపోవుచున్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను దూషించుటలో కూడ హద్దులు మీరిపోయారు. ఇలాంటి వారిని గూర్చియే అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పినాడు. వారిపై మార్గభ్రష్టత్వం లిఖించబడింది. వారి వెనుకాల ఉన్నటువంటి పేరుగాంచిన ఉలమాలు ఆౘ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినట్లుగా “ ప్రళయ కాలంలో మస్జిద్‌లు చూడడానికి నిండి యుండును, కాని మార్గదర్శన రహితముగా ఉండును. వారి నుండే ఉపద్రవములు ఉద్భవించును, వారి వైపే తిరిగి వెళ్ళును. ఇలాంటి వారు ఇస్లాంకు తలంపులు తెచ్చిన వారగుదురు, వారు అతి నీచమైన వారనబడుదురు”
(షోఅబుల్ ఈమాన్, లిల్ బెహుఖి సంపుటి 3, పుట 317-318, హదీస్ 1763, ప్రచురణ మక్తబతు రషీద్ నాషరూన్ బెహ్‌రూత్ 2003) నేటి రోజులలో మనకు ఇతరులకు ఈ విషయాలు చూడడానికి కనిపించును.

కావున ఇలాంటి సమయంలో మన బాధ్యత మరింత పెరుగును. అందుకే తమ ప్రార్థనలను ప్రత్యేకతతో సలుపవలెను, ప్రపంచానికి ఇస్లాం స్వచ్ఛమైన బోధనలను పరిచయం చేయువలెను. ఇస్లాం బోధనలను ప్రపంచానికి పరిచయం చేయడం కొరకు అల్లాహ్ తాలాయే మన ప్రయత్నం కన్న ఎన్నో రెట్లు ఎక్కువ మార్గాలను సుమగం చేస్తున్నాడు. ఈ కేంద్రంను కూడ ఆయా మార్గలలో ఒకటిగా చెప్పవచ్చును. కావున మనం మన బాధ్యతలను ముందుగా అర్థం చేసుకోవలెను. మన స్వీయ ప్రయత్నం గాని, జమాఅత్ ప్రయత్నం గాని చేసినచో ఈ నిర్మాణం ఎన్నటికి పూర్తి గాకుండానే మిగిలిపోయేది. ఇది కేవలం అల్లాహ్ తాలా యొక్క అనుగ్రహం మాత్రమే. అతడే ఈ కేంద్రీయ ప్రాంతాన్ని ఏర్పాటు చేసినాడు. ఈ రమజాన్ మాసంలో అల్లాహ్ తాలా మన ఆత్మలను పరిశుద్ధం చేసుకొనుటకు చాలా ఏర్పాట్లను చేసినాడు. కావున మనం మన ధర్మాన్ని గతంలో కన్న ఎక్కువగా అల్లాహ్ తాలా ప్రత్యేకించుటకు ప్రయత్నించాలి. అల్లాహ్ తాలా కొరకు ధర్మమును ఏ విధముగా ప్రత్యేకించవలెను అనే విషయంను గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు తెల్పినాడు. ఈ విషయమును తెల్పుచూ వారొక సందర్భమున ఇట్లనిరి.

“ اُدۡعُوۡهُ مُخۡلِصِیۡنَ لَهُ الدِّیۡنَ (అల్ ఆరాఫ్:30) ధర్మమును అతని కొరకే ప్రత్యేకించుచు అతనినే పిలువుమని, అతని ఉపకారములను పదే పదే గుర్తు చేసుకోవాలని పవిత్ర ఖుర్ఆన్‌లో వ్రాసి వున్నది. స్వచ్ఛతగాని, ఉపకారము గాని, అతడికి ఎంతగా కేంద్రీకరించాలనగా అతడొక్కడే సంరక్షకుడు, వాస్తవమైన పరిపాలకుడు అనేంతగా ప్రత్యేకత ఉండవలెను.”

మరల ఇట్లనిరి. “ ఆరాధనల సారాంశమేమనగా తాను అల్లాహ్ తఆలాను దర్శించునట్లు తమను తాము నిలబడవలెను లేదా అల్లాహ్ తఆలా తనను చూస్తున్నట్లు నిలబడవలెను. అన్ని రకాల కలుషితం, అన్ని రకాల అన్యారాధన నుండి తనను తాను పవిత్రము చేసుకోవలెను. అతని వైభవము, అతని పోషణను సదా జ్ఞాపకము చేసుకోవలెను. ఆమోదిత దుఆలతో పాటు ఇతర దుఆలు అల్లాహ్ తఆలాతో అధికంగా యాచించవలెను. తరచుగా పశ్చత్తాపము, ఇస్తిఘ్ఫార్ చేయవలెను. పదే పదే తన బలహీనతను గుర్తు చేసుకోవలెను. తద్వారా మనసు పవిత్రమగును. అల్లాహ్ తఆలాతో నిజమైన బంధము ఏర్పడును. అతని ప్రేమలోనే లీనము కాగలరు.” (మల్ఫూజాత్ సంపుటి 9, పుట 451)

అల్లాహ్ తాలా కొరకు మనము మన ధర్మమును, మన ఆరాధనలను ప్రత్యేకించుకున్నప్పుడు మన మనస్సు కూడ పవిత్రమగును. మన మనస్సును పవిత్రం చేసుకొనుటకు అవకాశము లభించును. దేవుని ఆరాధనల హక్కులు కూడ చెల్లించిన వారమగుదుము. దేవుని ప్రాణుల హక్కులను నెరవేర్చుటకు అల్లాహ్ తాలా ఆదేశాలను అనుసరించుటకు ప్రయత్నించ వలెను. ఒకరు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నటు వంటి ఒక వీడియోను చూపించారు. ఇఫ్తార్ కొరకు బహుశ ముసల్మానులందరు ఎంతో పద్దతిగా కూర్చొని యున్నారు. కాని భోజన విషయం వరకు వచ్చేసరికి దూషించుకోవడం, ఒకరిపై ఒకరు పడటం వంటివి జరిగాయి, ఆ తరువాత కొట్లాడుకోవడం కూడ ప్రారంభమైనది. పరస్పరం పిడి గుద్దులు గుద్దుకోసాగారు. తగాదలు మొదలైనాయి. లాగుకోవడం, తన్నుకోవడం జరుగుతుంది. అన్నం నలువైపుల చెల్లాచెదురుగా పడింది. కొందరు ఒకవైపు దొర్లుతుండగా, మరి కొందరు

మరోవైపు దొర్లసాగారు. పెద్దల పట్ల గౌరవం లేదు, పిల్లల పట్ల శ్రద్దలేదు. ఒకరు మరొకరితో తగువులాడుకొంటున్నారు. ఇదంతయు ఉపవాసముల రోజులలో జరుగుతుంది. వారి సాంప్రదాయం ప్రకారం నమాజ్‌ల కొరకు ధరించునట్టి పొడుగాటి తెల్లటి వస్త్రములను ధరించి ఉన్నారు, వాటిని ధరించియే తగువులాడుకొనుచున్నారు. కాని అల్లాహ్ తాలా మాత్రం మీరు ఉపవాస సమయంలో ఎలాంటి చెడు పదాలు పలుకకూడదని ఆదేశించెను. తగువులాడు వారికి కూడ సమాధానం ఇవ్వకూడదని ఆదేశించెను. కేవలం నేను ఉపవాస వత్రంను పాటిస్తున్నాను అని మాత్రమే సమాధానముగా తెలుపవలెను. ఉపవాసంనకు ప్రతిఫలంను అల్లాహ్ తాలాయే అని తానే స్వయముగా తెలిపెను. ఇలాంటి ఉపవాసములు పాటించువారికి ప్రతిఫలం అల్లాహ్ అగునా?. ఇలాంటి వారు అల్లాహ్ ప్రీతిని పొందు వారగుదురా?. ఇలాంటి ఉపవాస దీక్షలు పాటించువారి మనస్సు పవిత్రమగుతుందా?. ఈ విషయాలను చూసినచో అవతరించునట్టి ఇమాంను స్వీకరించడం ఎంత ఆవశ్యకమో మనకు స్పష్టముగా అర్థమవుతుంది. ముసల్మానుల సంస్కరణ కోసం ఇమాం వారడం ఎంతోఅవసరమో కూడ ఈ విషయం ద్వారనే తెలుస్తుంది. కాని వారు అవతరించిన తరువాత వారిని వీరు విశ్వసించడం లేదు. కాని ఈ విషయములన్నింటని చూసినచో మనము మన ఆత్మ పరిశీలన చేసుకోవలెను. చిన్న చిన్న విషయముల వలన మనలో కోపములు, కలహాలు యున్నచో వాటిని దూరము చేసుకోవలెను. ఉపవాసముల హక్కులు చెల్లించవలెను. అల్లాహ్ తఆలా కొరకే ధర్మమును ప్రత్యేకించుచు అతనిని ఆరాధించవలెను. అనంతరం అతని ఆదేశములను పాటించవలెనను విషయముల వైపు మనకు ప్రత్యేక శ్రద్ధను కల్పించుచున్నాయి. ఇదే విధంగా మరో సందర్భమున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"ఇస్లాం అనబడు ధర్మములో నేడు పరివర్తనలు ఏర్పడినవి. దుష్ప్రవర్తనలు అధికమైనవి." అనగా చెడుమాటలు, అనవసర విషయాలు, దురలవాట్లు, చెడుఆలోచనలు, ఇలాంటి చాలానీ ధర్మములో మమేకమయ్యాయి. మరల వారిట్లనిరి. " مُخۡلِصِیۡنَ لَہُ الدِّیۡنَ లో సూచించబడిన నిజమైప స్వచ్ఛత కనుమరుగై పోయినది." అనగా అది నామమాత్రానికి కూడ కనిపించడం లేదే. "అల్లాహ్ తఆలా పట్ల విశ్వసనీయత, వినమ్రత, ప్రేమ, నమ్మకము అదృశ్యమైనవి. ఆయా శక్తులను మరల జీవింపజేయాలని అల్లాహ్ తఆలా నిర్ణయించెను." (మల్ఫూజాత్ సంపుటి 6, పుట 352)

మరల వారిట్లనిరి. "నేటి కాలంలో దర్పనికం, గర్వం, స్వార్థం, పొగరు, లోభితనం, ఈర్ష్య వంటి దురలవాట్లు హద్దులుదాటి పెరుగసాగాయి." ఇవన్నియు చెడు గుణాలు, వీటిలో రోజురోజుకు వృద్ధి జరుగుతుంది, కాని " مُخۡلِصِیۡنَ لَہُ الدِّیۡنَ లో పేర్కొనబడిన సుగుణాలు మాత్రం కనుమరుగైపోతున్నాయి. నమ్మకం, విశ్వసనీయత అనేవి అంతరించిపోయాయి." అనగా దేవునిపై నమ్మకం లేదు, దేవునితో తమ వ్యవహారములను పరిష్కరించుకోను ఆలోచనలు ఏ విశ్వాసికి లేవు. ఇలాంటి విశిష్టత కూడ ఏ విశ్వాసిలో కనిపించడం లేదు. ఇట్టి రూపాలే కనుమరుగైనాయి. బాహ్యముగా విశ్వాసులు అని పిలువబడేవారు, పేరు గాంచిన విశ్వాసులు, చిన్న చిన్న విషయాలకే తగువులాడు కొనుచున్నారు. సుగుణాలు పూర్తిగా కనుమరుగైనాయి. మరల వారిట్లనిరి. " నేడు దేవుడు మరల వాటన్నింటిని పునర్జీవింప జేయాలని నిర్ణయించుకొనెను. " (బదర్, సంపుటి 3, సంచిక 10, పుట 3, దివి, మార్చి 8, 1904)

ముందుగా ఆ సుగుణాలను మరల జీవింపజేయాలని అల్లాహ్ తాలా ఆకాంక్షిస్తున్నట్లుగా తెలుపెను. కాని ఈ వాఖ్యములో మాత్రం అల్లాహ్ తాలా ఆ సుగుణాలకు మరల బీజం పోయాలని చూస్తున్నాడని తెలుపడం జరిగింది. ఆ బీజం కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వారా విత్తడం జరిగింది. ఆ సుగుణాలను పునర్జీవింపజేయు ఆకాంక్ష, ఆరాధనలను ప్రత్యేకించుట, దేవుని హక్కులను, అతని ప్రాణుల హక్కులను చెల్లించుట మొ॥నవి నేడు అల్లాహ్‌తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వారా ప్రారంభించెను. కావున ఆ విత్తనాల ద్వారా మొలకెత్తునట్టి వృక్షాలు, కొమ్మలు మనం కావలెను. మనం మన ప్రార్థనలను అల్లాహ్‌కు ప్రత్యేకించినప్పుడే ఇది సాధ్యమవుతుంది. ఇతరుల లోపాలను చూసి మనలను మనం చక్కదిద్దుకోవాలి. ఇతర కోరికలపై దేవుని ప్రీతి ఆధిక్యతను కల్గి యుండాలి. మరొక సందర్భములో మరల వారిట్లనిరి. " ఆచరణ కొరకు స్వచ్ఛత ఒక నిబంధన." (మల్ఫూజాత్ సంపుటి 8, పుట 354)

కావున స్వచ్ఛతరహితముగా, దైవ ప్రీతి రహితముగా ఉండు నట్టి దార్శనిక ఆచరణలు ఆచరించినచో అవి ఎలాంటి ప్రయోజనమును కల్గించవు. నమాజ్‌లు కూడ వృధా అవును. దేవునికి అంకితభావంతో సల్పునట్టి ప్రార్థనలే మన పవిత్రతకు కారణమగును. లేనిచో ఆ ప్రార్థనలు ఎలాంటి లాభమును చేకూర్చవు. మరొక సందర్భమున వారు (అ) ఇట్లనిరి.

"పవిత్ర ఖుర్ఆన్ ప్రకారము మానవ సహజ స్థితులకు అతని ప్రవర్తనలు, ఆధ్యాత్మిక స్థితులతో గట్టి సంబంధములు గలవు. ఎంత వరకనగా మానవుని అన్న పానీయాల పద్ధతులు కూడ మానవుని ప్రవర్తన, ఆధ్యాత్మిక స్థితులపై ప్రభావము చూపును." నేను ముందుగా తెల్పినట్లుగా ఇఫ్తార్ ఘటనను ఇందుకు ఉదాహరణగా తీసుకోవచ్చును. ఎందుకనగా వారు ఇఫ్తార్ కొరకు ఏకమయ్యారు. కావున తరువాత వారు చూపిన నడవడిక వారి ఆధ్యాత్మిక స్థితికి నిదర్శనముగా నిలిచినది. కావున ఈ ఘటన వారిలో ఆధ్యాత్మిక అంతరించినదని తెల్పుచున్నది.. ఈ ఘటనలే మనకు హెచ్చరికలుగా నిలుస్తుంటాయి. వారిట్లనిరి. " ఆయా సహజ స్థితులను శాసనము మేరకు వినియోగించినచో ఉప్పు కర్మాగారములో పడిన ప్రతి వస్తువు ఉప్పుగా మారినట్లే ఈ స్థితులన్ని సత్ప్రవర్తనలుగా మారును." ( అల్లాహ్ తాలా ఆదేశాలు, భోజనం చేయు విధానం, పానియాలు సేవించు పద్ధతులు, ఇవన్నియు ప్రాథమిక సూక్తులు. భోజనంను సమపాళ్లలో తీసుకోవడం వంటి వాటిని అల్లాహ్ తాలా ఆదేశాలకు అనుగుణముగా పాటించినచో శాసనము మేరకు ఆచరించినచో వాటి ద్వారా మానవుల గుణగణాలు కూడ ఉత్తమముగా మారును. అప్పుడు ఈ స్థితులన్ని ప్రవర్తలుగా పరివర్తనం చెందును. ఆ తరవఋఆత ఆధ్యాత్మికతపై చాలా మంచి ప్రభావంను చూపును.) ఇంకా వారిట్లనిరి. " ఈ కారణం చేతనే పవిత్ర ఖుర్ఆన్ అన్ని రకాల ఆరాధనలలో అంర్గత శుద్ది కొరకు మరియు భక్తి, పారవశ్యంలను పెంపొందించుటకు శరీరక పరిశుభ్రత, శారీరక మర్యాదలు, శారీరక మార్పులను పాటించుటలో చాలా జాగ్రతగా పాటించెను." (బాహ్యా పరిశుభ్రత కూడ తప్పనిసరి. విధానాలు కూడ తప్పనిసరి. తమను తాము చక్కదిద్దుకోవడం కూడ తప్పనిసరి. అప్పుడే మానవుడు సమతుల్యముగా ఉండును. ) మరల వారిట్లనిరి. " ఆలోచించి చూసినచో శారీరక కదలికలు మనస్సుపై చాలా ప్రభావంను చూపుననే ఈ తత్వమే సరైనదని అర్థమవుతుంది. సహజముగా మనము చుస్తూనే ఉంటాము. మన కదలికలు మొత్తానికి శారీరకమైనవే అయినను వాటి ప్రభావం మాత్రం ఆధ్యాత్మికతపై తప్పకపడుతుంది. ఉదా॥ మన కన్నులు రోదించుచున్నచో, నాటకీయముగా రోదించినను వెంటనే కన్నీరు కారును, ఒక వేడి హృదయముకు తగులును." (వెంటనే హృదయం బాధకు గురైపోవును.) " అప్పుడు హృదయము కూడ కన్నులను అనుసరిస్తూ బాధపడును. అదే విధముగా మనం నాటకీయముగా నవ్వులు చిందించినను హృదయములో కూడ ఒక ఆనందము కలుగును. అదే విధముగా బాహ్యముగా చేయునట్టి సాష్టాంగము కూడ ఆత్మలో భక్తి పారవశ్యంను నింపడంను కూడ మనం చూస్తూనే ఉన్నాము. కొన్ని సందర్భాలలో బాహ్యముగా చేయునట్టి సాష్టాంగం ద్వారా వినమ్రత భరిత స్థితి ఏర్పడుతుంది. అందుకు భిన్నముగా మనం చూసినచో ఒకవేళ మనం మెడను ఎత్తి, చాతిని చాపుకొని నడుస్తున్నచో మనలో మనకు తెలియకుండానే అహం, గర్వము కలుగును. కావున ఈ ఉదాహరణలను పరిశీలించినచో మనకు తెలియునదేమనగా నిశ్చయముగా బాహ్యా కదలికలు ఆధ్యాత్మికతపై చాలా గట్టి ప్రభావంను చూపును."

(ఇస్లామీ ఉసూల్‌కీ ఫిలాసఫి, రూహాని ఖజాయిన్ సంపుటి 10, పుట 319-320)

మానవుని ఆధ్యాత్మిక స్థితిని మెరగుపరచుకొనుటకు బాహ్యా ఆహారము కూడ ప్రభావము చూపుతుందని వారు (అ) తెల్పినారు. అందుకే సమతుల్యమైన ఆహారము భుజించవలెను. అంతేగాని పూర్తిగా మాంసహారులు కాకూడదు, అదే విధముగ పూర్తిగా శాఖహారులు కాకుడదు. మానవుని కొరకు అల్లాహ్ తాలా సృష్టించిన శ్రేష్టమైన, అనుమతించబడిన

అహార పదార్థములన్నియు తీసుకోవలెను. అవి పరిశుభ్రమైనవై, సమతుల్యముగా ఉన్నచో, వాటిని వృధా చేయకుండా మానవుడు వాటిని ఆరగించినచో అవి మానవుని ఆధ్యాత్మక స్థితులపై కూడ చాలా మంచి ప్రభావంను చూపును.

సమతుల్యమైన ఆహారముతో మానవుని ప్రవర్తనలు కూడ సమతుల్యముగా మారును. అల్లాహ్ తఆలా ఆరాధన వైపు కూడ శ్రద్ధ కలుగును. మరల వారు (అ) ఇట్లనిరి. అన్ని విషయాలలో మార్గదర్శకం చేయడం ఇస్లాం యొక్క ప్రత్యేకత. ఆరోగ్య పరిరక్షణకు చెందిన నిబంధనలను తెల్పి అల్లాహ్ తాలా ప్రపంచములో ఉన్నటువంటి మానవులందరిపై ఉపకారము చేసెను. చివరికి అల్లాహ్ తఆలా ఇట్లనెను. وَّكُلُوْا وَاشْرَبُوْا وَلَا تُسْرِفُوْا అనగా తినము, త్రాగుము కాని తినుటలో అనవసర హెచ్చుతగ్గులు మంచిది కాదు.'' అయ్యాము స్సులహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 10, పుట 319-320)

లేనిచో దీని వలన సమతుల్యత దెబ్బ తినును. తద్వారా దీని ప్రభావము ఆధ్యాత్మికతపై కూడ పడును. ధర్మమును అల్లాహ్ తఆలా కొరకు ప్రత్యేకించుచు ఆరాధించు ఒక నిజమైన ఆరాధకుడు అతడు తన ఆధ్యాత్మిక స్థితిని మెరుగుపరచుకోవడమే గాకా అల్లాహ్ తఆలాతో బంధమును పెంచుకొనుటకై తన శారీరక స్థితిని కూడ మెరుగుపరచుకొనును. ఆపై అల్లాహ్ తఆలా వరములను కూడ అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటకు వినియోగించును. ప్రాపంచిక వస్తువులు, భోగభాగ్యాలు, విందులు, వినోదాలు అతని లక్ష్యం కాజాలవు. అతడు కేవలం జీవిత కాలంలో ఈ ప్రాపంచిక అనుగ్రహముల నుండి ప్రయోజం పొందుటకు ప్రయత్నించుతూ, దేవుని ప్రీతిని పొందుటకు ప్రయత్నిస్తూ జీవితంను జీవించును. దేవుని ప్రీతిని పొందాలని ప్రయత్నించడమే తన లక్ష్యముగా భావించును. అదే విధముగా దేవుని ప్రాణుల హక్కులను నెరవేర్చవలెనని కూడ విశ్వాసులు ప్రయత్నించెదరు. ఇస్లాం ధర్మము ఒక్కటే మానవులకు దేవుని హక్కులతో పాటు దేవుని ప్రాణుల హక్కులను కూడ నెరవేర్చమని బోధించును. కావున నేను ముందుగా తెల్పినట్లుగా ఇక్కడ కేంద్రము ఏర్పాటు చేయబడినందున దేవుని కృతజ్ఞతలు తెల్పుటకై మనం మన ప్రార్థనల ప్రామాణికమును పెంచుకోవడమే గాకుండా మన ప్రవర్తలన ప్రామాణికమును కూడ పెంచుకోవలసి యుండును. ప్రత్యేకించి ఇలాంటి నూతన ప్రాంతములో ఇతరుల మధ్య, పరులు పొరుగవారిగా ఉన్నప్పుడు, ఇతరుల దృష్టి మనపై మరో విధముగా ఉండును. కావున మనం కూడ ఇస్లాం బోధనలకు అనుగుణముగా నడుచుకుంటూ మన మాటలు, ఆచరణలు, నడవడికను ప్రదర్శించవలసి యుండును. ఒకవేళ మనం ఈ విషయాలను దృష్టియందుంచుకొని జీవితాలను కొనసాగించినచో మన నడవడికయే ప్రచారముగా నిలుచును. ఈ విధానమే మనలను అల్లాహ్ తాలాకు కృతజ్ఞతపూర్వకముగా ఉంటూ, అతని అనుగ్రహములను పొందుటకు కారణమగును.

ఇచట ఒక ముఖ్యమైన విషయము చెప్పదలచితిని. కొందరు తమ పొరుగువారితో, మిత్రులతో చాలా మంచిగా వ్యవహరిస్తారు. కాని ఇంట్లో తమ భార్యాపిల్లలతో మంచిగా వ్యవహరించరు. ఇది వారి వ్యక్తిగత విషయము కాదు. వారు చేయునట్టి దౌర్జన్యమునకు అల్లాహ్తాలా వారిని శిక్షించును, ఇది వారి వ్యక్తిగత అంశం. కాని ఈ అంశాలు జమాఅత్ ఐక్యతతో పాటు శాంతిని ప్రభావితం చేయును. కుటుంబ అశాంతి పిల్లలపై ప్రభావము చూపును. పిల్లలు భవిష్యత్తులో జమాఅత్నకు గొప్పగా ఉపయోగపడే బదులు జమాఅత్ నుండి, ధర్మము నుండి దూరమగుదురు. ఇస్లాంను వ్యాపింపజేయుటకు, తమ ధర్మమును అల్లాహ్ తఆలా కొరకు ప్రత్యేకించుట కొరకు తమ భావితరాలను కూడ చక్కదిద్దవలసిన అవసరమున్నది. ఈ దుస్థితులు ఇలాగే కొనసాగినచో భావితరాల వారు చెడిపోవుదురు. కావున ఈ అంశంపై కూడ మనం ప్రయత్నించవలెను. ఇది జమాఅత్ అంశం. ఎందుకనగా పిల్లలు తమ తల్లిదండ్రులను గూర్చి మా తండ్రి చూడడానికి చాలా గొప్ప ధర్మకర్త, జమాఅత్లో చాలా ఉన్నతమైన స్థాయిని కల్గియున్నాడు కాని కుటుంబంలో మాత్రం అందుకు పూర్తి భిన్నముగా నడుచుకుంటున్నాడని అభిప్రాయపడుదురు. ఇలాంటి ఆలోచనలు భావితరాలను నాశనం చేయును. కుటుంబ కలహాల వలన భార్య బంధువులలో, భర్త బంధువులలో కోపతాపాలు పెరిగిపోవును. ఫలితముగా సమాజంలో ఉన్నటువంటి శాంతికి విఘాతం కల్గుతుంది. ఏ కుటుంబాలలో ఇలాంటి సమస్యలు ఉత్పన్న మగుచున్నాయో ఆయా కుటుంబ సభ్యులందరు కుటుంబ శాంతి, సామరస్యతల కోసం ప్రయత్నించవలెను. ఇందుకు అనుగుణముగా నడుచుకోవాలని గట్టి నిర్ణయాన్ని తీసుకోవాలి. మనలను జమాఅత్తో మమేకం చేసి అల్లాహ్ తాలా మనపై ఉపకారం చేసెను. కావున అతడు చూపిన అనుగ్రహము, ఉపకారమునకు కృతజ్ఞతగా మనం మన స్థితిగతులన్నింటిని అల్లాహ్ తాలాకు ప్రత్యేకిస్తూ, అతని ఆదేశాలకు అనుగుణముగా నడుచుకొనుటకు ప్రయత్నించవలెను. ఇలాగే చిన్న చిన్న విషయముల వలన ఆగ్రహానికి లోనయ్యే స్త్రీలు కూడ తమ పిల్లల సంస్కరణ కొరకు తమ స్థితులను మెరుగుపరచుకోవలెను. మనము మన గృహములను ఈ నెల శుభములతో పూరించుకొనుటలో ఈ రమజాన్ను ప్రత్యేకించుకోగలరు. రమజాన్ మాసంలో మస్జిద్లకు వెళ్ళాలనే కోరిక సహజముగా మనకు కలుగుతుంది. ధార్మికతయే మస్జిద్లకు శోభనీయము. కావున అట్టి ధార్మికతలో మనము ముందగుడు వేయవలెను. దర్శన నిమిత్తం పుణ్యము చేయుట, గర్వము, అహం మొదలగు వాటి నుండి మనము దూరముండవలెనని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు బోధించెను. ఎంత అధికంగా అల్లాహ్ తఆలా శుభములు మనపై కలుగుచున్నవో అంతే అధికంగా ప్రతి విషయములో మనము అల్లాహ్ తఆలా ప్రీతిని పొందు మార్గములను అన్వేషించవలెను. అంతేగాకా ఎవరి నమాజ్ల ద్వారా అల్లాహ్ తాలా ఆగ్రహానికి గురై వారి నమాజ్లను వారి వినాశనానికి కారణంచేయునట్టి వారిలో మనం కాకూడదు. మనం కేవలం అల్లాహ్ తాలా ప్రీతిని పొందువారిలో, అతని అనుగ్రహములు పొందుటకు అర్హులగు వారి జాబితాలో చేరవలెయును.

అల్లాహ్ తఆలా మనకందించిన ఈ కేంద్రపు అసలు ఉద్దేశము దీనిని ధార్మిక అవసరాలకు వినియోగించ బడునప్పటికి, ప్రాపంచిక పరంగా కూడ అతడు ఈ కేంద్రము ద్వారా మనకు అనుగ్రహించిన అనుగ్రహము కూడ ఇది అల్లాహ్ తఆలా కృపగానే నిలుచును. నేను ముందుగా తెల్పినట్లుగా మనం మన ప్రయత్నాల వలన ఇంత గొప్ప కేంద్రాన్ని పొందేవారలము కాము. మొత్తానికి ఈ కేంద్రము ద్వారా అల్లాహ్ తఆలా మనకు ధార్మిక, ప్రాపంచిక పరమైన రెండు వరములను ప్రసాదించెను. కావున అన్ని కోణములను మనము గుర్తు చేసుకొంటూ అల్లాహ్ తఆలాకు కృతజ్ఞతలు తెలుపవలెను. ఒక ప్రాపంచీకుడు ఈ ప్రణాళికను క్షుణ్ణముగా పరిశీలించినచో అతడు ప్రభావితం గాకుండా ఉండలేడు. పైగా ఇవన్నియు అల్లాహ్ తాలా అనుగ్రహము వలనే సాధ్యమైనవని, ఒక్క చిన్నపాటి జమాఅత్







, దాని వద్ద ప్రాపంచిక వనరులు తక్కువగా ఉన్నప్పటికి, జమాఅత్ సభ్యుల త్యాగాల వలన ఇవన్నియు సాధ్యమైనవని అతడు గ్రహించినచో అతడు ఇంకా ఆశ్చర్యపోవును. ఆ తరువాత నేడు కూడ సజీవదైవం ఉన్నాడు, అతడు కోరుకున్నవారికి సహాయంను అందించును, అనుగ్రహించాలని నిర్ణయించుకున్న వారికి అనుగ్రహించును అని భావించెదరు. ఇలాంటి ప్రాపంచీకులు కూడ బాహ్యముగా మన బోధనలకు ప్రభావితులగుదురు. ఈ విధముగా వారు ప్రచార ప్రయోజకులుగా మారుదురు.

అల్లాహ్ తఆలా ఉనికిని చూపించుటకు మన మాటలు, చేతలు ఇతరులను ప్రభావితం చేసే విధంగా వుండవలెను. ఏ విధంగా చూసినను మనకు అల్లాహ్ తఆలా ఆస్థానములో సాష్టాంగము చేస్తూనే ఉండాలనిపిస్తుంది. ఎందుకనగా అతడే కరుణించి మనకు ఈ నగరమును నిర్మించుకొను అనుగ్రహంను ప్రసాదించెను. ఒక విధముగా ఇదొక చిన్న ప్రాంతమైనను, ఒక వీధిని పోలిన జనావాసాలే మనవి అయినను, అంతకన్న చిన్నవి అయినను, నేను ముందుగా తెల్పినట్లుగా కేంద్రమైనందుకు ఇక్కడి నివాసాలకు చాలా ప్రాముఖ్యత గలదు. దైవ ఏకత్వము లేని, అన్యారాధనతో నిండివున్న ఈ ప్రపంచ భూభాగములో కేంద్ర నిర్మాణమునకు అల్లాహ్ తఆలా అనుగ్రహించెను, ఇక్కడి నుండి దైవ ఏకత్వమును వ్యాపింపజేయుటకు ఒక నూతనోత్తేజముతో పని చేయండి, ఆ౦హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన దాసుని లక్ష్యమును పూర్తి చేయండి, తద్వారా నగరములు, పట్టణములు మూకుమ్మడిగా అల్లాహ్ తఆలా ఏకత్వమును ప్రకటించు రోజు కూడ త్వరగా వచ్చును గాక!. నేడు నోటికి వచ్చినట్లు ఆ౦హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు వ్యతిరేకంగా మాట్లాడేవారు, దూషించువారు ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పతాక నీడన చేరుటలో గర్వపడు వారదురు గాక! వారిపై దురూద్ పంపువారదురు గాక! ఇది మన బాధ్యత. కేవలం ఇస్లామాబాద్‌లో నివాసం ఉంటున్నవారి ఒక్కరిదే గాని, ఇక్కడ చుట్టు ప్రక్కల ప్రాంతాలకు వచ్చి నివాసం ఉంటున్నవారి ఒక్కరిదే ఈ బాధ్యత కాదు. ఈ దేశంలో ఉంటున్న అహ్మదీయులందరి బాధ్యత ఇది. ప్రపంచములో నివసిస్తున్న అహ్మదీయులందరి బాధ్యత ఇది. దేవుని ఏకత్వ వాదంను ఏ విధముగా వ్యాపింప జేయాలని, ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పతాకంను ఏ విధముగా ఎగరవేయాలని , ఏ విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం లక్ష్యమును పూర్తి చేయాలని, ఏ విధముగా వర్తమాన ఖలీఫా గారి ప్రణాళికను పూర్తి గావింపజేయుటకు సహకరించాలని ప్రతి ఒక్కరు ఆలోచించాలి, ప్రయత్నించాలి. దుఆలతో, ఆచరణతో వర్తమాన ఖలీఫాకు ఎలా సహాయము చేయవలెనో ప్రతి అహ్మది ఆలోచించవలసిన అవసరమున్నది. రమజాన్ మాసములో ఈ మస్‌జిద్‌ను ప్రారంభించు అనుగ్రహము అల్లాహ్ తఆలా మనకు కల్పించుచున్నాడు. గత ఖలీఫాల హయాం గురించి నాకు తెలియదు కాని నా హయాంలో మాత్రము రమజాన్ మాసములో మస్‌జిద్ ప్రారంభోవత్సము జరగడం ఇది మొదటి సారి. ఈ శుభములు గల, దుఆలు ఆమోదించబడు నెలను సద్వినియోగం చేసుకొంటూ అహ్మదియ్య జమాఅత్ అభివృద్ధి, ప్రపంచములోని ఈ భూభాగంలో కేంద్ర నిర్మాణ లక్ష్యము పూర్తి అగుటకు దుఆ చేయగలరు, చాలా దుఆ చేయగలరు. ఈ కేంద్రము కూడ వ్యాపించు గాక! దీని చుట్టు అహ్మదీయుల జానావాసము కూడ పెరుగుగాక! ప్రజలు ఇస్లాంను స్వీకరించు దృశ్యమును మనము చూచెదము గాక! వ్యతిరేకుల ఎత్తుగడలన్ని అంతరించిపోవడంను కూడ మనం చూచుదుము గాకా!. రబ్వా వెళ్ళుటకు కూడ మార్గములు సుగమం అగుగాక! మసీహ్ సింహాసనమైన ఖాదియాన్ తిరుగు మార్గములు కూడ సానుకూలమగుగాక! మన ప్రియతమ నాయకులు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నగరములైన మరియు ఇస్లాం శాశ్వత కేంద్రములైన మక్కా, మదీనాకు చేరుకొను మార్గములు కూడ తెరుచు కొనుగాక! స్వచ్ఛమైన ఇస్లాం సందేశం వారికి అందును గాకా!, వారు కూడ ఈ సందేశమును స్వీకరించు వారగుదురు గాకా!. ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన దాసున్ని బలపర్చువారు అగుదురు గాకా!. మూర్ఖత్వము వలన ఈర్ష్యను కలుగునట్టి వారి కన్నులను అల్లాహ్ తాలా తెరిపించును గాకా!, కేవలం దురుద్దేశంతో, తమ స్వప్రయోజనాల కోసం సామాన్య ముసల్మానుల హృదయాలలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు వారి జమాఅత్‌కు వ్యతిరేకముగా ద్వేషంను నింపువారిని పట్టుకొను సామాగ్రిని అల్లాహ్ తాలా ఏర్పాటు చేయును గాకా!. ముసల్మానులందరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హస్తముపై ఒకే సమాజంగా మారి ఇస్లాం యొక్క స్వచ్ఛమైన బోధనలనకు ఆచరణాత్మక ఉదాహరణగా నిలుచుదురు గాకా! అతి త్వరలో ముస్లిమేతర ప్రపంచము కూడ ఇస్లాం పతాక నీడలో చేరునుగాకా!.

ఈ మస్‌జిద్‌ను గూర్చి మరియు దీని చుట్టు నిర్మించబడిన నిర్మాణంను గూర్చి మీ ముందు వివరించెదను. అల్లాహ్ తాలా అనుగ్రహము వలన ఈ మస్జిద్‌లో నమాజ్ చేయువారి కొరకు కేటాయించబడిన స్థలం సుమారుగా 314 మర్బా మీటర్లు, అనగా సుమారుగా 500 మంది ఒకేసారి నమాజ్ సల్పవచ్చును. అదే విధముగా రెండు హాలులు గలవు. ఒక హాలులో సుమారుగా 1200 మంది వరకు ఒకేసారిగా నమాజ్ సల్పు సామర్థ్యం ఉండగా, మరొక హాలులో 110 మంది ఒకేసారి నమాజ్ సల్పునట్టి సామర్థ్యం గలదు. అంతేగాకా హాలుకు ముందు పైకప్పులేని మరొక ప్రాంగణము గలదు. అక్కడకూడ సుమారుగా 300 మంది ఒకేసారి నమాజ్ సల్పు సామర్థ్యం గలదు. ఈ విధముగా ఇక్కడ నమాజ్ చేయు వారి సామార్థ్యంను చూసినచో 1200 మరియు 300 మరియు 110 మరియు 500 సుమారుగా 2000లకు పైగా ఒకేసారి నమాజ్ సలుపవచ్చును. అదే విధముగా నేను ముందుగా చెప్పనట్లుగా ఇక్కడ గృహాలు నిర్మించబడ్డాయి. కార్యాలయాలు నిర్మించబడ్డాయి. కార్యాలయాల బ్లాక్‌లు మూడు గలవు. కాని అందులో 5 కార్యాలయములు మాత్రమే ఏర్పాటు చేయడమైనది. ఎం.టి.ఏ స్టూడియో కార్యాలయమునకు కూడ అక్కడ చోటు ఉన్నదని భావిస్తున్నాము. అది కూడ నిర్మాణమైనచో సౌకర్యవంతముగా ఉండును. ఇవియేగాకా స్నానపు గదులు, మరుగుదొడ్లు కూడ నిర్మించడం జరిగింది. అన్ని చోట్ల సౌర్యశక్తి ప్లేట్‌లు కూడ బిగించి యున్నాయి. ఇవియే గాకా నేటి కాలానికి అనుగుణముగా కావాలసిన సౌకర్యములన్నింటిని ఏర్పాటు చేయుటకు ప్రయత్నించడం జరుగుతుంది.

ఇది చాలా పెద్ద ప్రణాళిక అయినప్పటికి దీని కొరకు ఎలాంటి వేరు ఆర్థిక ప్రణాళికను ఏర్పాటు చేయలేదు. నాకు తెలిసినంత వరకు ఎలాంటి ఆర్థిక ప్రణాళిక లేకుండా పూర్తిగావించబడిన ప్రణాళిక ఇది ఒక్కటే అని నేను భావిస్తున్నాను. మస్జిద్‌కు ఉన్నటు వంటి ఈ రూపురేకలు కొందరికి నచ్చినాయి. మరి కొందరికి నచ్చలేదు. కాని అనుభవజ్ఞులు తెల్పునదేమనగా ఈ డిజైన్ ద్వారా విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవచ్చును. ఖర్చు కూడ తగ్గించుకోవచ్చును. ఇక నిర్మాణ విషయానికి వచ్చినచో ఇతర సాధారణ నిర్మాణాల కన్న ఈ నిర్మాణం చాలా తక్కువ ధరలో పూర్తి అవుతుంది. మస్జిద్‌లో ఏర్పాటు చేసిన కేలిగ్రాపి (చిత్రలేఖనము) గతంలో ఏ మస్జిద్‌కు లేనంతగా గలదు. ఎందుకనగా ఈ మస్జిద్ డిజైన్ ఆ విధముగా ఉంది.

| | |
|---|---|
| హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఉపదేశములు | "మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 216) |

దుఆ ఆశించువారు: *Darga sb, jamat Ahmadiyya Vizag (A.P)*

| | |
|---|---|
| **ఇమామ్ వాఖ్యములు** | **"ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సాధించరు"** **(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)** |

దుఆ ఆశించువారు: *Mahmood Ahmad Babu sb, Ameer Zila, Mahaboob Nagar, (Telangana)*

అందుకే నేను వారికి కాలిగ్రాపి చేయుటకు అనుమతినిచ్చాను. అల్లాహ్ తాలా పేర్లను అక్కడ లిఖించుటలో ఎలాంటి అభ్యంతరం లేదని తెల్పినాను. అందుకోసమే జల్సాలో ఖుర్ఆన్ ప్రాజెక్టను నిర్వహించునట్టి రిజ్వాన్‌గారు ఈ కార్యములో చాలా వరకు సహాయ సహకారములను అందించినారు. అల్లాహ్ తాలా వీరికి ప్రతిఫలమును ఒసంగుగాకా!, వీరికి తోడుగా రీవ్యూ ఆఫ్ రిలీజియన్ సంపాదకులు ఆమిర్ సఫీర్ గారు కూడ చాలా సహకరించారు. మరో ఇద్దరు మురబ్బీలు కూడ సహకరించారు. వారిలో ఒకరు కెనాడ నుండి ఈ సంవత్సరమే జామియ ఉత్తీర్ణులైనారు. ఇక్కడికి వచ్చారు. బాసిల్ బట్‌గారు, మూసా సత్తారు గారు, ముసవ్విరు దీన్ గారు వీరందరు ఒక్కొక్క అక్షరమును జోడించి పదాలుగా మార్చి ప్రత్యేకంగా, ఆకర్షవంతముగా అతికించారు. ఇది చాలా కష్టతరమైన పని. వారు దీనిని ఎంతో చక్కగా చేసి చూపారు. అల్లాహ్ తాలా అందరికి ప్రతిఫలమును అందించుగాకా!. అదే విధముగా ఆడియో వీడియో కొరకు మన యూ.కేలోని ఎం.టి.ఏ బృందం చాలా శ్రమించి సత్ఫలితానిచ్చారు. అల్లాహ్ తాలా వీరికి కూడ ప్రతిఫలము నొసంగుగాకా!. ఈ నిర్మాణం కొరకు ఒక కేంద్రీయ కమిటిని ఏర్పాటు చేయడమైనది. ఆ కమిటి సమయస్ఫూర్తితో వ్యవహరించిది. శాశ్వత పర్యవేక్షణ కొరకు ఇద్దరు సభ్యులను కూడ నియమించడం జరిగింది. వారిలో ఒకరు వక్ఫేఅర్జి కార్యాలయమునకు చెందిన ఇద్రీస్ గారు, మరొకరు కాబోయే వక్ఫేనౌ ఇంజనీయర్. మన జీవిత సమర్పితులైన ఫాతెహ్ గారు కూడ క్రమం తప్పకుండా పర్యవేక్షించారు. కొన్ని తప్పులు, పొరపాట్లు జరుగుతూనే ఉంటాయి. మొత్తానికి సామూహికముగా పర్యవేక్షణలు జరిపినారు. నేటికి కూడ మిగిలిన నిర్మాణ పనులు జరుగుతూనే ఉన్నాయి. వీరే గాకుండా కమీటి సభ్యులలో ఇక్కడికి వచ్చి వాలెంటర్స్‌గా సేవలందిస్తూ సమయంను వెచ్చించిన వారిలో చౌద్రి జహీర్ గారు ఉన్నారు. వీరు కూడ చాలా గొప్పగా పనులు చేసి చూపినారు. అల్లాహ్ తాలా వీరికి కూడ ప్రతిఫలము నొసంగుగాకా! స్వీయ ఆసక్తితో అనుభవంతో వారే స్వయముగా ముందుకు వచ్చి ఎన్నో చక్కటి కార్యక్రమాలను పూర్తి చేశారు.

నేను ముందుగా తెల్పినట్లుగా ఈ నిర్మాణము కొరకు విడిగా ఎలాంటి ఆర్థిక పిలుపునివ్వలేదు. ఇది చాలా పెద్ద ప్రణాళిక. ఈ ప్రణాళికతో పాటు ప్రపంచములోని ఇతర దేశాలలో ముఖ్యముగా ఖాదియాన్‌లో, మాలిలో, తంజానియా వంటి దేశాలలో కూడ పెద్ద ఎత్తున నిర్మాణ ప్రణాళికలు కొనసాగుచున్నాయి. కొన్ని సందర్భాలలో ఏ దేశ ప్రణాళికనైన నిలుపవలసి వస్తుందా అనే ఆలోచనలు నాకు కలుగుచుండేవి. కాని అల్లాహ్ తాలా తన ప్రత్యేక అనుగ్రహమును కురిపించెను. అలా నిర్మాణ ప్రణాళికలన్నియు పూర్తిగావించ బడినవి. తంజానియాలో ఒక బహుళ అంతస్థు భవన నిర్మాణం జరుగుచుండెను. అందులో చాలా కార్యాలయాలు, ఇతర సౌకర్యాలు గల నిర్మాణాలు జరుగుచుండెను. ఒక నూతన మస్జిద్‌ను కూడ నిర్మించడం జరిగింది. ఒక బహుళ అంతస్థు పూర్తిగా నిర్మించబడింది. మాలి కూడ చాలా పెద్ద మస్జిద్‌ను నిర్మించడం జరిగింది. ఇతర భవనాలు కూడ నిర్మించడ బడ్డాయి. అక్కడ కూడ ఒక గొప్ప బహుళ అంతస్థును నిర్మించడం జరిగింది. ఆ భవమును చూసిన వారందరు దానిని గూర్చి పొగుడుతుంటారు. ఇంత పెద్ద భవన నిర్మాణంలను, ఇంత పెద్ద మస్జిద్‌ను నిర్మించడం వలన మాలిలో ప్రజలు ఇదొక సంపన్నమైన జమాఅత్ అని చర్చించుకుంటున్నారు. ప్రాపంచిక పరంగా మనం ధనవంతులం కానప్పటికి దేవుని అనుగ్రహం వలన మనం ధనవంతుల మనబడుదుము. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన సాధ్యమగును. అల్లాహ్ తాలాయే మనలను ధనవంతులుగా చేయుగాకా!. మనం అల్లాహ్ తాలా నుండి అనుగ్రహములను కోరుకున్నంత వరకు అతని అనుగ్రహములు కురుస్తూనే ఉండును. అతని హక్కులను చెల్లించునంత వరకు అతడు తన అనుగ్రహములను కురిపిస్తూనే ఉండును. అల్లాహ్ తాలా ఇందుకు మనలను అనుగ్రహించును గాకా!.

గత కొన్ని రోజుల క్రితం అమెరికా నుండి ఒక డాక్టర్ వక్ఫేఅర్జిపై మాలి దేశానికి వెళ్ళారు. వారిట్లనిరి. నేను విమానశ్రయం నుండి వెళు ్ళచుండగా నాకు దూరం నుండి ఒక అందమైన భవనం కనిపించినది. అంత పెద్ద భవనాన్ని చూసిన నేను ఆశ్చర్యముతో ఈ మస్జిద్ ఎవరిది? అని నా డ్రైవర్‌ను అడిగినాను. ఎవరు ఇంత అందముగా మస్జిద్‌ను నిర్మాంచారు అని ప్రశ్నించాను. అందుకు అతడు ఇది అహ్మదీయుల మస్జిద్ అని సమాధానమిచ్చెను. అక్కడికే మీరు వెళ్ళుచున్నారని కూడ తెలిపెను. చూపరులందరు ఆ మస్జిద్‌ను చూసి పొడుగు తుంటారు. ఇది చాలా పెద్ద ప్రణాళిక. అల్లాహ్ తాలా అనుగ్రహము వలనే అది పూర్తి అయినది. అక్కడి ప్లానింగ్ ఇక్కడి అహ్మదీ అర్కటెక్చర్ మరియు ఇంజనీర్ అసోసియేషన్ వారు చేయడం జరిగింది. అల్లాహ్ తాలా వారికి కూడ ప్రతిఫలమును అందించు గాకా!. వారందరు కలసి ఈ పనిని పూర్తి చేసినారు. అల్లాహ్ తాలా అనుగ్రహించును గాకా!. కొనసాగుచున్న ప్రణాళికలన్నియు త్వరలో పూర్తి చేయును గాకా!. రాబోవు రోజులలో కూడ చేపట్టు ప్రణాళిలకను కూడ అల్లాహ్ తాలా పూర్తి చేయును గాకా!. అల్లాహ్ తాలా జమాఅత్ సభ్యులందరికి ఇచ్చినటు వంటి ఆర్థిక సామార్థ్యము వలన వారు చేసిన ధన త్యాగముల వలన ఈ ప్రణాళికలు పూర్తి స్థాయికి చేరుకున్నాయి. నేడు కూడ చేరుకుంటున్నాయి, రాబోవు కాలంలో కూడ చేరుకొనును. ఇన్శా అల్లాహ్. అల్లాహ్ తాలా జమాఅత్ సభ్యుల ఆర్థిక స్థితిగతులను కూడ మేరుగుపరుచును గాకా!, వారి సంతానంలో, ధనములో వృద్ధిని కల్పించుగాకా!, ఎందుకనగా ఈ ప్రణాళిక ఒక ప్రత్యేకమైన ఆర్థిక పిలుపు రహితముగా పూర్తి గావించబడింది. జమాఅత్ బడ్జెట్‌తో ఇది నిర్మించబడినందుకు ప్రపంచ జమాఅత్‌లన్ని ఇందులో పాల్గొనట్లే. అల్లాహ్ తఆలా అందరికి సత్ఫలితము ప్రసాదించి, వారి ధనము, కుటుంబములలో శుభములు కలిగించుగాక! ☆☆☆

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్ ది॥27-5-2019

## ఖిలాఫత్ దినోత్సవం

## అహ్మదియ్యా జమాత్ ఘంటశాల, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్.

అల్లాహ్ తఆలా దయవల్ల ది॥ 27-5-2019న అహ్మదియ్యా జమాత్ ఘంటశాల, కృష్ణా జిల్లాలో ఖిలాఫత్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ జల్సాకు సదర్ జమాత్ అహ్మదియ్యా ఘంటశాల అధ్యక్షత వహించినారు. ఈ జల్సాను ఖుర్ఆన్ కరీమ్ పారాయణంతో ప్రారంభించడం జరిగింది. చి॥ షేక్ కమ్రుద్దీన్ ఖుర్ఆన్ పఠణము చేయగా, ముహమ్మద్ ఔసాఫ్ మధుర స్వరంతో నజమ్‌ను (ఉర్దూ పద్యాన్ని) చదివి వినిపించారు. మొదటి ఉపన్యాసం స్థానిక మౌల్వీ సాహెబ్ ముహమ్మద్ యాఖూబ్ పాషా గారు " ఖిలాఫత్ యొక్క ప్రాముఖ్యత, విశిష్టత" గురించి ప్రసంగించారు. అనంతరం సభాధ్యక్షులవారు ఖిలాఫత్ యొక్క అనుగ్రహాల గురించి ప్రసంగించారు. అనంతరం ఈ జల్సాను దుఆతో ముగించినారు.

ఈ జల్సాలో 50మంది వరకు స్త్రీ, పురుషులు పాల్గోన్నారు.

ఇట్లు
ముహమ్మద్ యాఖూబ్ పాషా
మోఅల్లిమ్ సిల్‌సిలా ఘంటశాల.
కృష్ణా జిల్లా, ఆంధ్ర ప్రదేశ్

### ఉప శాఖల వార్షిక సమావేశాలు, ఖాదియాన్

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ భారత్ దేశపు ఉపశాఖల (మజ్లిస్ అన్సారుల్లాహ్, మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్యా, లజ్నా ఇమా అల్లాహ్) కొరకు జాతీయ స్థాయిలలో సమావేశాలు జరుపుకొనుటకు దివి, 18, 19, 20 అక్టోబర్ 2019 ( శుక్ర, శని, ఆది వారాలు) తేదీలను నిర్ధారించిరి,

కావునా ఉపశాఖల సభ్యులు, సభ్యురాల్లు ఖాదియాన్‌లో నిర్వహించ బడుచున్న ఈ ఆధ్యాత్మిక సమావేశాలలో పాల్గొనుటకు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! జజాకుముల్లాహ్.

# జుమా ప్రసంగము

ఖిలాఫత్ వ్యవస్థ కూడ అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త ఆదేశములు, వ్యవస్థలో ఒక భాగమే. కనుక ఖిలాఫత్ ఆదేశములను పాటించుట కూడ అల్లాహ్ తఆలా ఆదేశములలోని ఒక ఆదేశమును పాటించు నట్లగును. ఒక సమాజం మరియు ఆధ్యాత్మిక జీవితంను కొనసాగించుటకై విశ్వాసులు తమ విధేయత ప్రామాణికములను వృద్ధి చేసుకోవడం చాలా ముఖ్యం.

ఒక సారి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం " మాకు ఇష్టమున్నా లేక పోయినా మేము వింటాము, విధేయత వహిస్తాము. " అని బైఅత్ ప్రతిజ్ఞ తీసుకొనిరి... మరల వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. అల్లాహ్ తఆలా పట్ల విధేయత వహించని వ్యక్తి తన వద్ద ఎలాంటి నిదర్శనము, సాకు లేని స్థితిలో ప్రళయ దినమున అల్లాహ్ తఆలాతో భేటి అగును. వర్తమాన ఇమామ్ బైఅత్ చేయకుండా మరణించిన వ్యక్తి మూర్ఖత్వము, దుర్మార్గ మరణమునకు గురి అగును.

మనము వర్తమాన ఇమామ్ బైఅత్ చేసినందున అదృష్ట వంతులము. వర్తమాన ఇమామ్‌ను తిరస్కరించిన వారిలో చేరి దురదృష్ట వంతులము కాలేదు. కాని స్వీకరించిన తర్వాత మన కర్మలు కూడ మూర్ఖుల వలె వున్నచో ఆచరణాత్మకంగా మనము ఈ బైఅత్ నుండి బయటికి వచ్చిన వారమగుదుము. తద్వారా అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త విధేయత నుండి కూడ దూరమై పోవుదుము.

"మా ఉపదేశములను తమ ప్రణాళికగా భావించుకొను వారు, తమ శక్తి సామర్థ్యములకు అనుగుణముగా ప్రయత్నించువారే మా జమాఅత్‌లో ప్రవేశించెదరు. కావున కేవలం నామకరణం చేసుకొని బోధనలకు అనుగుణముగా నడుచుకొనని వారు గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, అల్లాహ్ తాలా ఈ జమాఅత్‌ను ఒక ప్రత్యేకమైన జమాఅత్‌గా తీర్చిదిద్దాలనుకున్నాడు. కావున నామ మాత్రముగా ఉన్నవారు ఈ జమాఅత్‌లో పరిగణించబడరు, అలాంటి వారు పేరు వ్రాయించు కున్నను ఈ జమాఅత్‌లో నిలువలేరు."

ఖిలాఫత్ శుభముతో ప్రయోజనము పొందగోరినచో తమ ప్రార్థనలను రక్షించుకొనుట మాత్రమే అనివార్యము కాదు, ప్రాపంచిక కోరికల అన్యారాధన నుండి కూడ దూరముండుట చాలా ముఖ్యము. వర్తమాన ఖలీఫా పట్ల సంపూర్ణ విధేయత కూడ అనివార్యమే. లేనిచో అవిధేయులలో చేరిపోవుదురు.

ప్రతి పీడనము నుండి దూరముండండి. అన్ని రకాల వివాదములు, జగడముల నుండి దూరముండండి. తమ ప్రవర్తనలను మెరుగుపరచుకోండి. ఎంతటి ఉన్నతమైన ప్రవర్తనలు కలిగివుండవలెననగా అహ్మది, అహ్మదియేతరులలో స్పష్టమైన వ్యత్యాసము కనిపించవలెను. ఎల్లప్పుడు సత్యమును పాటించండి. అన్ని రకాల పుణ్యములను చేయుట ముఖ్యము. దీనినే నిజమైన విధేయత అందురు.

అల్లాహ్ తఆలా అనుగ్రహము మేరకు ఖిలాఫత్‌తో ముడిపడి వున్న జమాఅత్ అభివృద్ధి చెందుచున్నది. జమాఅత్ శాఖలు పెరుగుచున్నవి. ప్రపంచములో సుదూర దేశములలో యున్నటువంటి ప్రజలు కూడ ఖిలాఫత్‌తో విశ్వసనీయ సంబంధము కలిగివున్నారు. ఇందులో ముందడుగు వేయుచున్నారు. ఖిలాఫత్‌తో సంబంధమున్న వారికి అల్లాహ్ తఆలా మార్గదర్శనం కూడ చేయుచున్నాడు, వారిని ఖిలాఫత్ వైపు కూడ తీసుకొస్తున్నాడు.

చైనాలో ఏదో ఒక విధంగా ఇస్లాం అహ్మదియ్యత్ సందేశము వ్యాపించాలని గౌ॥ ఉస్మాన్ చీనీ గారు ఎల్లప్పుడు ఆందోళన చెందేవారు. వారి స్థాయి అంతస్థులు పెరగాలని మనము దుఆ చేయడంతో పాటు చైనాతో పాటు ప్రపంచములోని ప్రతి దేశములో కూడ అహ్మదియ్యత్, నిజమైన ఇస్లాం వ్యాపించుటకు చాలా దుఆలు చేయవలెను. అల్లాహ్ తఆలా ఇందుకు మనందరిని అనుగ్రహించుగాక!

సయ్యిద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 24 మే 2019 ( 24 హిజ్రత్ 1398 హి.ష) తేదీన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్ లో ప్రసంగించిన ఖుత్బా జుమా.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

اِنَّمَا كَانَ قَوْلَ الْمُؤْمِنِيْنَ اِذَا دُعُوْٓا اِلَى اللّٰهِ وَرَسُوْلِهٖ لِيَحْكُمَ بَيْنَهُمْ اَنْ يَّقُوْلُوْا سَمِعْنَا وَاَطَعْنَا ؕ وَاُولٰٓئِكَ هُمُ الْمُفْلِحُوْنَ ۝ وَمَنْ يُّطِعِ اللّٰهَ وَرَسُوْلَهٗ وَيَخْشَ اللّٰهَ وَيَتَّقْهِ فَاُولٰٓئِكَ هُمُ الْفَآئِزُوْنَ ۝ وَاَقْسَمُوْا بِاللّٰهِ جَهْدَ اَيْمَانِهِمْ لَئِنْ اَمَرْتَهُمْ لَيَخْرُجُنَّ ؕ قُلْ لَّا تُقْسِمُوْا ۚ طَاعَةٌ مَّعْرُوْفَةٌ ؕ اِنَّ اللّٰهَ خَبِيْرٌۢ بِمَا تَعْمَلُوْنَ ۝ قُلْ اَطِيْعُوا اللّٰهَ وَاَطِيْعُوا الرَّسُوْلَ ۚ فَاِنْ تَوَلَّوْا فَاِنَّمَا عَلَيْهِ مَا حُمِّلَ وَعَلَيْكُمْ مَّا حُمِّلْتُمْ ؕ وَاِنْ تُطِيْعُوْهُ تَهْتَدُوْا ؕ وَمَا عَلَى الرَّسُوْلِ اِلَّا الْبَلٰغُ الْمُبِيْنُ ۝ وَعَدَ اللّٰهُ الَّذِيْنَ اٰمَنُوْا مِنْكُمْ وَعَمِلُوا الصّٰلِحٰتِ لَيَسْتَخْلِفَنَّهُمْ فِي الْاَرْضِ كَمَا اسْتَخْلَفَ الَّذِيْنَ مِنْ قَبْلِهِمْ ۪ وَلَيُمَكِّنَنَّ لَهُمْ دِيْنَهُمُ الَّذِي ارْتَضٰى لَهُمْ وَلَيُبَدِّلَنَّهُمْ مِّنْۢ بَعْدِ خَوْفِهِمْ اَمْنًا ؕ يَعْبُدُوْنَنِيْ لَا يُشْرِكُوْنَ بِيْ شَيْـًٔا ؕ وَمَنْ كَفَرَ بَعْدَ ذٰلِكَ فَاُولٰٓئِكَ هُمُ الْفٰسِقُوْنَ ۝ وَاَقِيْمُوا الصَّلٰوةَ وَاٰتُوا الزَّكٰوةَ وَاَطِيْعُوا الرَّسُوْلَ لَعَلَّكُمْ تُرْحَمُوْنَ ۝ لَا تَحْسَبَنَّ الَّذِيْنَ كَفَرُوْا مُعْجِزِيْنَ فِي الْاَرْضِ ۚ وَمَاْوٰىهُمُ النَّارُ ؕ وَلَبِئْسَ الْمَصِيْرُ ۝ (అన్నూర్:52-58)

నేను పఠించిన సూక్తులు అన్నూర్ అధ్యాయములోనివి. ఈ సూక్తులలో "ఇస్తిఖ్లాఫ్ సూక్తి" కూడ గలదు. అనగా ఖిలాఫత్ వ్యవస్థ కొనసాగింతునని అల్లాహ్ తఆలా విశ్వాసులతో చేసిన వాగ్దానము గల ఖిలాఫత్ సూక్తి కంటే ముందటి సూక్తులు, తరువాతి సూక్తులు కూడ ఇందులో వున్నవి. అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త పట్ల విధేయత వహించ వలెనని, వారి ఆదేశములను పాటించాలని ఈ సూక్తులలో సూచించబడెను. ఇలా జరిగినప్పుడే అల్లాహ్ తఆలా ఖిలాఫత్ వరము ప్రసాదించు వాగ్దానము పూర్తి చేయును. అల్లాహ్ తఆలా భయ స్థితిని శాంతి స్థితిగా మార్చి వేయును. శత్రువులకు తగిన గుణపాఠం చెప్పును. ఈ సూక్తుల అనువాదమిట్లు గలదు.

అనగా విశ్వాసుల మధ్య తీర్పు చేయుటకు అల్లాహ్, అతని ప్రవక్త వైపు పిలువబడినపుడు వారి సమాధానము కేవలము మేము వింటిమి, విధేయులైతిమిగానే యుండును. వీరే విజయము పొందువారు. అల్లాహ్ అతని ప్రవక్తకు విధేయులై అల్లాహ్‌కు భయపడి, అతని ధర్మ మార్గమును అవలంబించు వారే సఫలీకృతులగుదురు. నీవు వారిని ఆదేశించినచో వారు తప్పక బయలు దేరుదురని వారు అల్లాహ్‌పై దృఢప్రమాణములు చేసిరి, నీవు ఇట్లనుము. ప్రమాణములు చేయకుము, మీ కొరకు మేము చేయు ఆదేశమేమనగా శాసనానుసారము విధేయులగుము, నిశ్చయముగా మీరు చేయునదంతయు అల్లాహ్ సదా ఎరుగును. ఇట్లనుము. అల్లాహ్‌కు విధేయులగుము. అతని ప్రవక్తకు విధేయులగుము. ఒకవేళ వారు తిరోగతులైనచో అతని(ప్రవక్త)కి అతనిపై వేయబడిన బాధ్యత మాత్రమే ఉండును. మీపై వేయబడిన బాధ్యత మీకు కూడ యుండును. మీరతనికి విధేయులైనచో మార్గదర్శనము పొందెదరు. ప్రవక్తపై స్పష్టముగా చేసి సందేశమందించుట తప్ప మరే బాధ్యత లేదు.

మీలో విశ్వాసమునవలంభించి సత్కర్మలు చేయువారితో అల్లాహ్ ఇట్లు దృఢ వాగ్దానము చేసియున్నాడు. వారికి పూర్వమున్న వారిలో నుండి ఉత్తరాధికారులుగా (ఖలీఫా) చేసినట్లు అతడు వారిని కూడ తప్పక భూమండలానికి ఉత్తరాధికారులుగా చేయును. వారి కొరకు

ఎన్నుకోబడిన ధర్మమును అల్లాహ్ వారి కొరకు తప్పక పటిష్టము చేయును. వారి భయస్థితిని తరువాత వారికై తప్పక శాంతియుత స్థితిలో మార్చి వేయును. వారు నన్ను ఆరాధింతురు. నాకు ఎవడిని భాగస్వామిగా చేయరు. దీని తరువాత కూడ ఎవడేని కృతఘ్నత తెలిపినచో వారే అవిధేయత తెలుపువారు. మీరందరు ప్రార్థన (నమాజ్)ను స్థాపించుము, దానము (జకాత్) చెల్లించుము. మీరు అనుగ్రహించుబడుటకు ప్రవక్తకు విధేయులగుము. (ఓ సంభాషితుడా!) అవిశ్వాసము నవలంభించు వారు విశ్వాసులకు భూమిపై అసమర్థులుగా చేయుచు, తిరుగుదురని ఎన్నటికి అనుమానించకుము. వారి నివాసము నరకము. చాలా దుష్టమైన నివాసము.

(తస్ఫీరే సఘీర్‌ను అనుసరించి)

మీరు విశ్వాసులని, విశ్వసించామని వేయ్యి సార్లు ప్రకటించినను ప్రతి పరీక్షలో, ప్రతి ఆపదలో నిలకడగా వుంటూ అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త ఆదేశములను సంతోషంగా, సంపూర్ణ నమ్మకముతో పాటించనంత వరకు మీకు సఫలము లభించదని ప్రతి విషయమును అల్లాహ్ తఆలా ఎంతో స్పష్టముగా విడమరిచి చెప్పెను. కావున నిజమైన సాఫల్యము పొందుటకు, విజయులగుటకు అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త ఆదేశముల పట్ల విధేయత చూపుట ఎంతో ముఖ్యము. అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటకు అతని పట్ల అనగా నా ప్రియమైన దేవుడు నా ఏదేని తప్పిదం వలన ఎక్కడ కోపగ్రస్తుడగునో అనే భయమును తమ హృదయములలో కల్గి, అతని ఆదేశాలను పాటించుట చాలా ముఖ్యము. అదే విధముగా ప్రతి సత్కార్యము, ఉన్నత లక్షణాలను ప్రదర్శించుమని అల్లాహ్ ఆదేశించినాడనే నిష్టాపరతను కూడ తప్పకుండా ఏర్పర్చుకోవలెను. ఇలా నడుచుకున్నప్పుడే విజయము చేకూరును. అల్లాహ్ అభయము కూడ లభించును. ఒకవేళ మనము ఆత్మ పరిశీలన చేసుకున్నచో మనము ఆశించినంత విధేయత ప్రమాణములు లేవని మనకు తెలియును. ఒకవేళ అల్లాహ్ మరియు అతని ప్రవక్త ఆదేశములలో వారి ఇష్టానికి వ్యతిరేకముగా ఏదేని ఆదేశమును అనుసరించవలసి వచ్చినచో దానిని ఎంతో అయిష్టముగానే అనుసరించెదరు. ఈ సూక్తులలో విధేయత ఇన్ని సార్లు రావడానికి కారణం ఖిలాఫత్ కొనసాగించు వాగ్దానమునకు విధేయతకు గట్టి సంబంధము గలదు. సారాంశమేమనగా ఖిలాఫత్ వ్యవస్థ కూడ అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త ఆదేశములు, వ్యవస్థలో ఒక భాగమే. కనుక ఖిలాఫత్ ఆదేశములను పాటించుట కూడ అల్లాహ్ తఆలా ఆదేశములలోని ఒక ఆదేశమును పాటించు నట్లగును. ఒక సమాజం మరియు ఆధ్యాత్మిక జీవితంను కొనసాగించుటకై విశ్వాసులు తమ విధేయత ప్రామాణికములను వృద్ధి చేసుకోవడం చాలా ముఖ్యం. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నేను నియమించిన నాయకుని పట్ల విధేయత వహించువారు నా పట్ల విధేయత వహించిన వారగుదురు. నా పట్ల విధేయత వహించు వారు అల్లాహ్ తఆలా పట్ల విధేయత వహించిన వారగుదురు. అదే విధముగా నేను నియమించిన నాయకుని పట్ల అవిధేయత, నాపట్ల అవిధేయత అగును. నాపట్ల అవిధేయత దేవుని పట్ల అవిధేయత అగును. (సహి బుఖారి, కితాబుల్ ఎహ్‌కామ్, బాబ్ ఖౌలుల్లాహ్ తాలలా వ అతి ఉల్లాహ్, అతి ఉర్రసూలు వ ఉలుల్ అమ్రూ మినకుం హదీస్ 7137)

కావున వర్తమాన ఖలీఫా పట్ల విధేయత ఒక సాధారణ నాయకుని పట్ల విధేయత కంటే చాలా గొప్పది. అనుచరులు తమ జీవితాలలో మనస్ఫూర్తిగా, పరిపూర్ణముగా చూపిన విధేయత ఏ స్థాయిలో గలదో తెల్పు ఒక ఉదాహరణను నేను మీ ముందు ప్రస్తావించెదను.

ఒక యుద్ధములో హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజియల్లాహ్ తాలా అనుహు సైన్యాధికారిగా బాధ్యతలు నిర్వహించు చుండిరి. కాని హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ తాలా ఏదో కారణం చేత సైన్యాధికారిని మార్చివేసిరి. యుద్ధం కొనసాగుచున్న సమయంలోనే ఇలా సైన్యాధికారిని మార్చినారు. మొత్తానికి ఆ యుద్ధ సమయంలోనే ఇకపై సైన్యాధిపతిగా హజ్రత్ అబూ ఉబైదహ్ రజియాల్లాహ్ తాలా అనుహు బాధ్యతలు నిర్వహించెదరని వర్తమాన ఖలీఫా ఆదేశం అందెను. ఒకవైపు హజ్రత్ అబూ ఉబైదహ్ రజియల్లాహ్ తాలా అనుహు హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజియల్లాహ్ తాలా అనుహు ఎంతో చాకచక్యముగా సైన్యాధికార బాధ్యతలను నెరవేర్చుతున్నారు కదా అనే ఆలోచనతో వెంటనే బాధ్యతలు తీసుకోలేదు. కాని మరోవైపు హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజియల్లాహు తాలా అనుహు మాత్రం వెంటనే హజ్రత్ అబూ ఉబైదహ్ రజియల్లాహ్‌తో వర్తమాన ఖలీఫా ఆదేశం వచ్చినందున మీరు వెంటనే సైన్యాధికారి బాధ్యతలను చేపట్టుము, నేను ఎలాంటి పిర్యాదులు చేయకుండా, మనస్సులో ఎలాంటి కల్మషం లేకుండా మీపట్ల పూర్తి విధేయతను ప్రదర్శించెదను. మీరు ఆదేశించిన విధముగానే నేను నడుచుకొంటాను అని విన్నవించుకొనిరి. (తిబ్రి, సంపుటి 2, పుట 356–357, 13వ హిజ్రి, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1987).

ఒక విశ్వాసికి ఉండవలసిన విధేయత యొక్క ప్రామాణికము ఇది. అంతేగాని అతనికి వ్యతిరేకముగా ఏదేని తీర్మాణం జరిగినచో గగ్గోలు పెట్టుకుంటూ తిరుగరాదు. ఒక పదవిపై మరొకరిని నియమించినచో పని చేయడమే వదిలిపెట్టకూడదు. ఇలా చేయువారిలో విధేయత ఉండదు, దేవుని పట్ల భయముండదు, ధార్మికత అంతకన్న ఉండదు.

ఈ మధ్య కాలంలో నూతన నిబంధనల ప్రకారం జూన్ మాసంలో తమ పదవి కాలం ముగుస్తుందని తెలుసుకొని కొందరు సదర్లు ముందే విధులు నిర్వహించడం వదిలిపెట్టినారనే విషయం నాకు తెలిసినది. అనగా మేమే శాశ్వతంగా హెూదాదారులుగా ఉంటామనే ఉద్దేశముతోనే వీరు ఇన్ని రోజులు పని చేయుచుండిరా?. వారు మే మరియు జూన్ మాసంలో చేపట్టవలసిన బాధ్యతలను గూర్చి ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. ఇలాంటి భావన ధార్మిక విషయములో అవినీతి అనబడును. ఇదొక తిరుగు బాటు ఆలోచన. తమను తాము ఖిలాఫత్ పరిధి నుండి బహిష్కరించుకున్నట్లే అగును. ఎందుకనగా ఇప్పుడు వర్తమాన ఖలీఫా ఆ క్రొత్త నిబంధనను ఆమోదించెను. అనగా సదర్ అత్యధిక కాలపరిమితి ఆరు సంవత్సరములు నిర్ణయించబడెను. కావున ఇకపై మేము కూడ పూర్తి శ్రమతో పని చేయము. ఇలాంటి వారు మనస్ఫూర్తిగా నిష్టాపరతతో పని చేయవలెను. అల్లాహ్ తఆలాతో భయపడవలెను. ఒక సారి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం " మాకు ఇష్టమున్నా లేక పోయినా మేము వింటాము, విధేయత వహిస్తాము. " అని బైఅత్ ప్రతిజ్ఞ తీసుకొనిరి. (సహి బుఖారి, కితాబుల్ ఎహ్‌కామ్, బాబబ్ కైఫా యుబాయుఉల్ ఇమామున్నాస్? హదీస్ 7199)

మరల వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. అల్లాహ్ తఆలా పట్ల విధేయత వహించని వ్యక్తి తన వద్ద ఎలాంటి నిదర్శనము, సాకు లేని స్థితిలో ప్రళయ దినమున అల్లాహ్ తఆలాతో భేటి అగును. వర్తమాన ఇమామ్ బైఅత్ చేయకుండా మరణించిన వ్యక్తి మూర్ఖత్వము, దుర్మార్గ మరణమునకు గురి అగును. (సహి ముస్లిం, కితాబుల్ అమారత్, బాబుల్ అమురు బిల్జుముల్ జమాఅత్ హదీస్ 1851)

మనము వర్తమాన ఇమామ్ బైఅత్ చేసినందున అదృష్ట వంతులము. వర్తమాన ఇమామ్‌ను తిరస్కరించిన వారిలో చేరి దురదృష్ట వంతులము కాలేదు. కాని స్వీకరించిన తర్వాత మన కర్మలు కూడ మూర్ఖుల వలె వున్నచో ఆచరణాత్మకంగా మనము ఈ బైఅత్ నుండి బయటికి వచ్చిన వారమగుదుము. తద్వారా అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త విధేయత నుండి కూడ దూరమై పోవుదుము.

అందుకే బైఅత్ తర్వాత తమ భావాలను సన్మార్గములో వుంచుకొనుచు, సంపూర్ణ విధేయతలో ఆదర్శవంతులుగా నిలబడుట చాలా ముఖ్యం. వర్తమాన ఇమామ్ తమ బైఅత్‌లో చేరువారి ప్రామాణికమును గూర్చి ఏమని తెల్పినారు. ఒక సందర్భములో వారు (అ) ఈ విధముగా తెల్పినారు.

"మా ఉపదేశములను తమ ప్రణాళికగా భావించుకొను వారు, తమ శక్తి సామర్థ్యములకు అనుగుణముగా ప్రయత్నించువారే మా జమాఅత్‌లో ప్రవేశించెదరు. కావున కేవలం నామకరణం చేసుకొని బోధనలకు అనుగుణముగా నడుచుకొనని వారు గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, అల్లాహ్ తాలా ఈ జమాఅత్‌ను ఒక ప్రత్యేకమైన జమాఅత్‌గా తీర్చిదిద్దాలనుకున్నాడు. కావున నామ మాత్రముగా ఉన్నవారు ఈ జమాఅత్‌లో పరిగణించబడరు, అలాంటి వారు పేరు వ్రాయించు కున్నను ఈ జమాఅత్‌లో నిలువలేరు." అనగా ఈ జమాఅత్ బోధనలకు అనుగుణముగా ఆచరణలు లేనిచో వారు పేరు వ్రాయించుకొని ఈ

జమాఅత్‌లో నామమాత్రముగా చేరినవారగుదురు. అలాంటి వారిని గూర్చి " వారు నా జమాఅత్‌లోనే పరిగణించబడరు " అని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పుచున్నారు. వారు (అ) ఇట్లనిరి. " అందుకే సాధ్యమైనంత వరకు మీకు అందించిన బోధనలకు అనుగుణముగా మీ ఆచరణలను చక్కదిద్దుకొనుము." (మల్ఫూజాత్ సంపుటి 4, పుట 439)

ఆ బోధనలను గూర్చి వారిట్లు తెల్పినారు. "ఉపద్రవములు ఉద్భవించు విషయములు మాట్లాడకుము. చెడును వ్యాపింపజేయకుము. దూషణలపై సహనంను పాటించుము. ఎవరితో పోటి పడకుము." అనగా చెడు మాటలలో, దుషణలలో ఇతరులతో పోటి పడకుము. ఫలాన వ్యక్తి పదవి దారుడైనచో మేము అతని పట్ల విధేయత చూపము లేదా నన్ను తప్పించినచో నేను విధేయతను చూపను అను విషయములు మాట్లాడకుము. మరల ఇట్లనిరి. " పోటి పడువారితో ఉత్తమముగా, మర్యాదగా వ్యవహరించుము." చిన్న చిన్న విషయాలలో, రోజు వారి అంశాలలో, తగువులాటలో, అనవసరపు విషయాలలో, అసభ్యకర అంశాలపై ఒకవేళ పోటి పడినను వాటన్నింటిని చూచి చూడనట్లుగా వదిలి వేయుము. కేవలం చూచి చూడనట్లుగా వదిలి వేయడమే గాకుండా వారితో మర్యాదగా వ్యవహరించుము. మరల ఇట్లనిరి. " తీయని సంభాషణలతో ముగ్ధులను చేయుము." చిరునవ్వుతో సంభాషణలు కొనసాగించుము. సున్నితముగా మాట్లాడుము, వారికి సత్ప్రవర్తనను చూపుము." దైవ ప్రీతి లభించుటకు నిష్కల్మషమైన మనస్సుతో ప్రతి ఒక్క ఆదేశం పట్ల విధేయతను చూపుము. బైఅత్ చేసిన తరువాత ఇతడు గతంలో ఉన్నట్లుగా లేడు అని శత్రువులు కూడ గుర్తించవలెను. వ్యాజ్యములలో నిజమైన సాక్ష్యమునిమ్ము. ఈ సంస్థలో చేరువారు మనస్పూర్తిగా, శక్తివంచన లేకుండా, ప్రాణాలను సైతం లెక్క చేయకుండా సన్మార్గమును అవలంభించవలెను."

(మల్ఫూజాత్ సంపుటి 6, పుట 413)

అల్లాహ్ తఆలా ఇట్లనెను. నీవు ఆదేశించినచో మేము ఇలా చేస్తాము, అలా చేస్తామని వీరు గట్టిగా ప్రమాణములు చేస్తారు. కాని ఆదేశించినప్పుడు పాటించరు. అందుకే మీరు ఎక్కువ ప్రమాణములు చేయకుము, పెద్ద పెద్ద వాగ్దానములు చేయకుమని అల్లాహ్ తఆలా సూచించెను. సాధారణంగా విధేయత అనబడే విధేయతను మీరు సరియైన పద్ధతిలో చూపించినచో మీరు ఆదేశమును పాటించినారని మేము నమ్మెదము. లేనిచో కేవలం నోటి మాటలే అగును. అల్లాహ్ తఆలాకు మీ కర్మలు తెలుసు. మీ మనసులోని మాటలు కూడ అతనికి తెలుసు. సాధారణ విధేయత అనగా, అల్లాహ్ తఆలా హక్కులు చెల్లించడం, అతనికై చక్కగా ప్రార్ధన చేయడం. ఈ రమజాన్ మాసంలో ఏర్పడిన శ్రద్ధను కొనసాగించండి, స్థిరపర్చండి. అల్లాహ్ తఆలా ఆదేశములను పాటించుచు అతని దాసుల హక్కులు కూడ చెల్లించండి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చెప్పినట్లు ప్రతి పీడనము నుండి దూరముండండి. అన్ని రకాల వివాదములు, జగడముల నుండి దూరముండండి. తమ ప్రవర్తనలను మెరుగుపరచుకోండి. ఎంతటి ఉన్నతమైన ప్రవర్తనలు కలిగివుండవలెననగా అహ్మది, అహ్మదియేతరులలో స్పష్టమైన వ్యత్యాసము కనిపించవలెను. ఎల్లప్పుడు సత్యమును పాటించండి. అన్ని రకాల పుణ్యములను చేయుట ముఖ్యము. దీనినే నిజమైన విధేయత అందురు. దీనినే అల్లాహ్ తఆలా ఆదేశించెను. ఈ విషయమునే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ ఈ విషయమునే ఆకాంక్షించిరి. తమ జమాఅత్ సభ్యులను ఈ విధముగా నడుచుకొమ్మని ఆదేశించిరి. ఖిలాఫతే అహ్మదియ్య కూడ ఈ విషయాల వైపే శ్రద్ధ చూపుతున్నది.

గత 111 సం॥ల నుండి అహ్మదియ్య ఖిలాఫత్ ఈ విషయముల వైపే శ్రద్ధను చూపుచున్నది. కేవలం ధార్మిక, ఆధ్యాత్మిక విషయాలలోనే గాకుండా నిర్వాహణ విషయాలలో కూడ హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ (రజి) ప్రదర్శించినట్లుగా సంపూర్ణమైన విధేయతను ప్రదర్శించమని సూచిస్తున్నది. ఈ ఆదేశము ఆమోదయోగ్యమైనదా? కాదా? అని జగడమాడకుము. హాం ఒకవేళ అల్లాహ్ తాలా, అతని ప్రవక్త ఆదేశాలకు భిన్నముగా ఉన్నచో అది ఆమోధయోగ్యము కాదు. కావున మనము ప్రతిజ్ఞలో పఠించినట్లుగా అనగా వర్తమాన ఖలీఫా ఏ విధేయత పూరిత తీర్మాణంను చేసిన దానిని పాటించుట తప్పని సరి అని భావించెదను. ఇందులో ప్రతి ఒక్కరు తమకు అనుకూలముగా ఈ తీర్మాణం ఆమోధయోగ్యమైనదా? కాదా? అని ఫలితాలు వెల్లడించుకోవడం సరికాదు. నిండు యుద్ధ సమయంలో శత్రువుల సైన్యం ఎదురుగా ఉన్నప్పుడు హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ (రజి) ఇలాంటి సమాధానం ఇవ్వలేదు. ఆ సమయంలో హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ (రజి) ఎంతో యుద్ధ చాతుర్యమును ప్రదర్శించుచుండిరి. ముసల్మానులకు ప్రయోజనం కూడ చేకూరుచుండెను. ఆ సమయంలో హజ్రత్ ఉమర్ (రజి) ఆదేశం రావడం ఊహించని పరిణామం. అయినా కూడ వారు పూర్తి విధేయతను ప్రదర్శిస్తూ హజ్రత్ అబూ ఉబైదహ్ (రజి) ఆధిపత్యంలో ఒక సాధారణ సైనికుని వలే యుద్ధం చేసిరి. సైనికుని వలే పోరాడడంలోనే శుభము కలుగునని భావించిరి. ఇది సమ్మతమా? అసమ్మతమా? అనే చక్రపు చిక్కులో పడువారిని గూర్చి ఒక సందర్భములో హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ రజియల్లాహు అనుహు ఇట్లనిరి. " ఇది సమ్మతమా? కాదా? అనే విషయంను ఆలోచించడం. ఏ విషయమును మేము అసమ్మతిగా భావించెదమో ఆ విషయంలో మేము విధేయతను ప్రదర్శించమని తెలపడం చాలా పెద్ద తప్పు." దేనినైతే మేము అసమ్మతిగా భావించెదమో దానిని ఆచరించి చూపము అని ప్రజలు స్వయముగా నిర్ణయించుకుంటున్నారు. మరల ఇట్లనిరి. "ఈ పదము నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు కూడ ఉచ్చరించబడింది. అనగా వలా యఅసినక ఫి మఅరుఫి" అనగా సమ్మతమైన విషయంలో మీ పట్ల అవిధేయత చూపము. హజ్రత్ ఖలీఫతుల్ అవ్వల్ (రజి) మరల ఇట్లనిరి. " ఇప్పుడు చెప్పండి. ఇలాంటి వారు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం లోపాల పట్టికను ఏమైన తయారు చేశారా?." నవూజు బిల్లాహ్ హుజూర్ (స) లోపాలను గాని, లేదా బలహీనతలను గాని ఎవరైన పట్టిక రూపంలో సిద్ధం చేశారా?. అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఈ ఆదేశం సమ్మతమైనది, నవూజు బిల్లాహ్ ఫలాన ఆదేశం అసమ్మతమైనది అనే చిట్టా ఏమైన ఎవరైన తయారు చేశారా?. మరల హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ (రజి) ఇట్లనిరి. " అదే విధముగా హజ్రత్ సాహెబ్ " అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం "బైఅత్ నిబంధనలలో సమ్మతమైన విధేయత అని లిఖించిరి. ఇందులో కూడ ఒక రహస్యం గలదు." (హఖాయికుల్ ఫుర్ఖాన్, సంపుటి 4, పుట 75-76)

ఆ రహస్యమేమనగా, ప్రవక్తలు, ఖలీఫాలు అల్లాహ్ తాలా తెల్పిన ఆదేశానుసారం ఆజ్ఞాపించడం జరుగుతుంది. ఒక సందర్భములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ పదానికి ఈ విధముగా వివరణ నిచ్చారు. ప్రవక్తలు విజ్ఞతకు భిన్నమైన ఆదేశాలు ఇవ్వరు. విజ్ఞత వ్యతిరేకించు అంశాల నుండి నివారించెదరు. పవిత్రమైన వాటిని హలాల్ ధర్మ బద్ధముగా చేస్తారు, అపవిత్రమైన వాటిని హరామ్ అధర్మబద్ధమైనవని ప్రకటిస్తారు. వీటి పూర్తి వివరణను అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో పేర్కొనడం జరిగింది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ వివరించారు. అన్ని మంచి, చెడులను, ఏ పనులు చేయాలి, ఏ పనులు చేయకూడదు అనే విషయాలన్నింటిని

**ప్రవచనములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం**

**"క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహాము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము." (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)**

**దుఆ ఆశించువారు**
**SUFI AHMAD** Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ వార పత్రిక
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516 ఖాదియాన్
POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 4. Thursday, 04 JUL 2019 Issue No. 27

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

ఎంతో వివరణత్మాకముగా తెల్పినారు. అల్లాహ్ మరియు అతని ప్రవక్తను అనుసరించిన వారికే మోక్షము లభించును. ఈ విషయాలపై అనుసరించిన వారికే మోక్షము లభించును. కావున ఖిలాఫత్ ద్వారా కూడ అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అడుగుజాడలలో నడుచుచు శాసనము, సున్నత్ ప్రకారమే ఆదేశములు ఇవ్వబడుచున్నవి, ఇవ్వబడునని గుర్తుంచుకోగలరు. విధేయత వహించినచో సన్మార్గము పొందగలరు. లేనిచో మోక్షము పొందుటకు దారి లభించదని అల్లాహ్ తాలా తెలిపెను.

అల్లాహ్ తాలా మరల ఇలా తెలిపెను. అల్లాహ్ తాలా మరియు అతని ప్రవక్త పట్ల విధేయత చూపువారితో, సత్కార్యములు చేయువారితో ఖిలాఫత్ వ్యవస్థను కొనసాగించెదనని అల్లాహ్ తాలా వాగ్దానము చేసెను. కేవలం తమ ఆరాధనల వైపే శ్రద్ధ చూపడమే సత్కార్యం అనబడదు, తమ ఆరాధనలను అల్లాహ్ తాలా కొరకు ప్రత్యేకించడం, అన్ని రకాలా అన్యారాధనల నుండి దూరముండడం, అన్యారాధన అనగా కేవలం విగ్రహారాధనయే కాదు, ప్రాపంచిక కోరికలను అనుసరిస్తూ ధర్మమునకు తక్కువ ప్రాధాన్యతనివ్వడం కూడ అన్యారాధనయే అగును. నిశ్చయముగా ఇవన్నియు చాలా గొప్ప సత్కార్యములు. కాని వీటికి తోడుగా విధేయతను ప్రదర్శించడం కూడ చాలా ముఖ్యం.

కావున ఖిలాఫత్‌ను గూర్చిన వాగ్దానము నుండి, ఖిలాఫత్ శుభములతో ప్రయోజనము పొందగోరినచో తమ ప్రార్థనలను రక్షించుకొనుట మాత్రమే అనివార్యము కాదు, ప్రాపంచిక కోరికల అన్యారాధన నుండి కూడ దూరముండుట చాలా ముఖ్యము. వర్తమాన ఖలీఫా పట్ల సంపూర్ణ విధేయత కూడ అనివార్యమే. లేనిచో అవిధేయులలో చేరిపోవుదురు. హజ్రల్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం చెప్పినట్లు బైఅత్ నుండి బయటికి వెళ్ళిపోయినట్లగును. మరల అల్లాహ్ తాలా ఇలా తెలిపెను. ఖిలాఫత్‌తో అనుసంధానమై యుండు సమాజమే, నమాజ్‌లను స్థిరపర్చు సమాజమే అసలైన విశ్వాసుల సమాజం. నమాజ్‌లను స్థిరపర్చుట వైపు శ్రద్ధ చూపించెదరు. మస్జిద్‌లను జనావాసాలుగా తీర్చిదిద్దురు. జకాత్ విధి దానములను చెల్లించెదరు. తమ ధనమును పవిత్రం చేసుకొందురు. దేవుని మరియు అతని ధర్మము కొరకు ఆర్థిక త్యాగములు చేయుదురు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశాలను మరియు వారి (స) సాంప్రదాయమునకు అనుగుణముగా సాధ్యమైనంత వరకు నడుచుకొందురు. ఇలాంటి స్థితిని ఏర్పర్చుకున్నప్పుడు అల్లాహ్ తాలా కూడ ఇలాంటి వారిపై తన కరుణను కురిపించును.

కావున అల్లాహ్ తఆలా కరుణను ఆకర్షింటకు తమ స్థితులను మెరుగు పరచుకోవలసిన అవసరము ఎంతైన ఉన్నది. అల్లాహ్ తఆలా కరుణించి మనందరిని తన కరుణ, దయామయ నీడలో చేర్చుకున్నప్పుడు శత్రువుల ప్రతి కుట్ర తిరిగి వారిపైనే పడును. తద్వారా వారు తమ దుర్భర అంతమునకు చేరుదురు. ఇన్‌షాఅల్లాహ్. కావున అల్లాహ్ తాలా కరుణను ఆకర్షించుటకు ఏ స్థాయి మేరకు మనలో విధేయత లక్షణం గలదు?, ఏ స్థాయి మేరకు మనం అల్లాహ్ తాలా ఆదేశాలను పాటించుచున్నాము?. ఏ స్థాయిలో మనం మన ప్రార్థనలను భక్తి శ్రద్ధలతో సల్పుచున్నాము?. ఏ స్థాయి మేరకు మనం సాంప్రదాయమును అనుసరించున్నాము?. మన విధేయత ప్రామాణికము ఏ స్థాయిలో గలదు?అని మనలను మనము ఆత్మ పరిశీలన చేసుకోవలెను. ఈ పరిశీలన మనమే స్వయముగా మనలను గూర్చి చేసుకోవాలి.

ఇప్పుడు నేను హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) తెల్పిన కొన్ని విషయాలను మీ ముందు ప్రస్తావించెదను. ఈ విషయాలను వారు (రజి) వివిధ సందర్భాలలో తెల్పినారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం పరమపదించిన తర్వాత ప్రతి ఒక్కరికి ఆందోళన కలిగించుచున్న పరిస్థితుల దరిమిలా ఖిలాఫత్ ఎలా శాంతిని చేకూర్చినదో తెలుపుతాను. తరువాత కాలంలో ఖిలాఫత్ బైఅత్ నుండి బయటికి వెళ్ళినవారిని పైఘామి లేదా ఘైర్ ముబాయాఀ అంటారు. వారి మొదటి పరిస్థితి ఎలా ఉండేది? తరువాత కాలంలో ఖిలాఫత్–ఏ–సానియా ఎన్నిక సమయంలో ఎలా మారింది?, తరువాత వారి ఆలోచనలలో వచ్చిన మార్పులేమిటి?, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పరమపదించిన తరువాత శత్రువులు ఏ విధముగా సంతోషమును వ్యక్తపర్చారు?, కాని హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ (రజి) ఖలీఫాగా ఎన్నిక కాబడిన తరువాత శత్రువులు ఏ విధముగా తమ విద్వేషంలను ప్రదర్శించారు? అనే విషయాలను గూర్చి వివరముగా తెలిపెదను. హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ (రజి) పరమపదించిన తరువాత ఇకపై జమాఅత్ ముక్కలు ముక్కలుగా విడిపోవుననే ఒక చిన్న ఆశ అహ్మదియ్య వ్యతిరేకులకు కలిగింది. అలాంటి సమయంలో అల్లాహ్ తాలా విశ్వాసుల జమాఅత్‌ను ఏ విధముగా సంరక్షించినాడు?, వారి అభద్రత భావంను ఏ విధముగా శాంతియుతముగా మార్చినాడు?అనే విషయాలను గూర్చి కూడ తెలిపెదను. ఇవి చారిత్రాత్మక ఘట్టములు. ఈ ఘట్టములు నవయువకులకు, మరియు జమాఅత్‌ను గూర్చి తక్కువ విజ్ఞానం గలవారి కొరకు, వారి విశ్వాస పటిష్టత కొరకు ఇక్కడ ప్రస్తావించడం చాలా ముఖ్యం. ప్రతి ఒక్కరికి ఈ చారిత్రాత్మక ఘట్టాలను గూర్చి ఎంతో కొంత అవగాహన కలుగుతుందనే ఉద్దేశంతో నేను మీ ముందు ఈ విషయాలను ప్రస్తావించుచున్నాను.

ఆఀహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పరమ పదించినప్పుడు అనుచరుల స్థితి ఎలా ఉండెనో తెల్పుచూ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. “హజ్రల్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం మృతి చెందినప్పుడు జమాఅత్ స్థితి కూడ అలాగే యుండెను.” అనగా “ ఆఀ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పరమ పదించినప్పుడు అనుచరుల పరిస్థితి ఉన్నట్లుగానే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పరమపదించిన తరువాత కూడ జమాఅత్ సభ్యుల ఆలోచనల స్థితి ఉండెను. కావున ఇంత త్వరగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం మృతి చెందరని మేమందరము భావించేవారము. అందుకు గల కారణమేమనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అస్తమించినప్పుడు ఏమి జరుగును అని మేము ఒక్క నిమిషం కొరకు కూడ ఆలోచించలేదు. వారు (రజి) ఇట్లనిరి. ఆసమయంలో నేను బాల్యంలో గాకుండా యవ్వనంలోకి అడుగిడినాను. నేను వ్యాసాలు వ్రాసేవాడిని. నేను ఒక పత్రికకు సంపాదకుడిగా కూడ సేవలందించు చున్నాను. అయినా కూడ నేను అల్లాహ్ పై ప్రమాణం చేసి తెల్పునదేమనగా, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మృతి చెందెదరు అనే ఆలోచన ఒక్క నిమిషం కొరకు, ఒక్క క్షణం కొరకు కూడ మాలో ఏనాడు కలుగలేదు. వాస్తవానికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారిపై వారి (అ) చివరి సంవత్సరాలలో వారి (అ) మరణంను గూర్చి పదే పదే దైవవాణులు అవతరించు చుండేవి. చివరి రోజులలో వాటి సంఖ్య పెరుగుతూనే వెళ్ళింది. ఒకవైపు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలాంటి దైవవాణులు అందుచున్న కూడ, మరోవైపు కొన్ని దైవవాణులలో, దివ్యదృశ్యాలలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పరమపదించు సంవత్సరము, తేది మొదలగు వాటిని గూర్చి స్పష్టముగా తెలియపర్చినను, మరోవైపు అల్ వసియ్యత్ సంచికను పదే పదే చదివినను అందులో పేర్కొనబడిన అంశాలు రెండు శతాబ్దాల తరువాత పూర్తి గావింపబడును అని భావించుకున్నందున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మృతి చెందిన తరువాత ఏమి జరుగును? అనే ఆలోచన ఒక్క క్షణం కోసం మా హృదయంలో కలుగలేదు. అంతేగాకా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మా ముందు మృతి చెందరనే ఆలోనచ మాకుండెను. కావున నిజంగానే వారు మృతి చెందినప్పుడు మేము ఆ విషయమును జీర్ణించుకోలేక పోయాము.

(తదుపరి సంచికలో చదువుము).

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz